# మనసులో మాట

KANCHARLA

నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం..

సంచలన తెలుగు దిన పత్రిక

## రాయలసీమ

| | |
|---|---|
| కర్నూలు | అనంతపురం |
| చిత్తూరు | కడవ |

మంగళవారం 26 మే 2026 పేజీలు : 16




## కమలాపురం అభివృద్ధికి నిధులు ఇవ్వాలి....


వల్లూరు, మే 25 (మనసులో మాట): కమలాపురం నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి, తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ పుత్తా నరసింహారెడ్డి అమరావతిలో మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులను ఈ సందర్భంగా యువనేత లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. పనుల కోసం వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరగా.. మంత్రి సానుకూలంగా స్పందించారు. దీంతో లోకేష్‌కు నేతలు ధన్యవాదాలు తెలిపారు.




- సభలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న రైతులు,సంఘశీ నాయకులు
- మొక్కజొన్న రైతులకు MSP అమలు చేయాలని రైతు సంఘం డిమాండ్
- వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి
- రైతులకు అనుకూలంగా రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు వ్యవహరించడం లేదని విమర్శ
- ఆరు నెలలుగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని రైతు నేతల ఆవేదన

ధర్మవరం మే 25 (మనసులో మాట) పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రెండవ మహాసభలు జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న, మండల కార్యదర్శి మారుతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముందు గాంధీనగర్ సర్కిల్, కళాజ్యోతి సర్కిల్, కాలేజ్ సర్కిల్ మీదుగా ఎన్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. రైతులు, సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభకు ఆకర్షణగా నిలిచారు.

ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, నాయకులు హరి, జంగాలపల్లి పెద్దన్న మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై విమర్శలు చేశారు. గత ఆరు నెలలుగా మొక్కజొన్న రైతులకు కనీస మద్దతు ధర (MSP) అమలు చేయాలని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలను కోరుతున్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క కొనుగోలు కేంద్రం కూడా ప్రారంభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల పక్షాన ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని, మద్దతు ధర అమలు చేయడంతో పాటు కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలోరైతు



## గుక్కెడు నీళ్లు ఇవ్వండి అయ్యా !

- నాలుగు రోజులుగా తీవ్ర ఇబ్బందులు
- మరమ్మత్తులు చేయకుండా కాలయాపన
- మాటలకే పరిమితం....
- నిద్రపోతున్న అధికారులు

2లో

## ముత్యపుపందిరిపై భక్తులను కటాక్షించిన శ్రీ గోవిందరాజస్వామి



- దివ్య ముత్యకాంతుల్లో ఆధ్యాత్మిక ప్రశాంతత నింపిన గోవిందుడు
- 26న కల్పవృక్ష, సర్వభూపాల వాహన సేవలు

3లో

## ఎమ్మెల్యే పులివర్తి నాని అహంకారానికి..
## జనసేన నేత చెప్పుతో కౌంటర్..

- తన ఊరును పాకిస్థాన్‌తో పోల్చినందుకు చెప్పుతో కొడతానని హెచ్చరిక
- 566 ఓట్ల మెజారిటీ ఇచ్చిన తమ గ్రామాన్ని పాకిస్థాన్తో పోలుస్తాడా..?
- పాకిస్థాన్‌తో పోల్చిన మా ఊరికి ఎలా వస్తావు రా..రేయ్.. అంటూ ఆగ్రహం
- ఆ గ్రామంలో నానీ ఉండగానే చెప్పు తీసుకుని అతనిపైకి దూసుకెళ్లిన వైనం
- గ్రామస్తులు అడ్డుకోవడంతో వెనుదిరిగిన జనసేన నేత మురళీ



2లో

ధర్మవరం మే 25 (మనసులో మాట) పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రెండవ మహాసభలు జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న, మండల కార్యదర్శి మారుతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబ డ్డాయి. ఈ కార్యక్రమానికి ముందు గాంధీనగర్ సర్కిల్, కళాజ్యోతి సర్కిల్,




తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 25 రాష్ట్ర గౌ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలమేరకు జిల్లాలో ని వివిధ శాఖల మంజూరైన పనులకు సంబంధించి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్.తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 25రాష్ట్ర గౌ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలమేరకు జిల్లాలో ని వివిధ శాఖల మంజూరైన పనులకు సంబంధించి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్.

# ధర్మవరంలో ఘనంగా ఏపీ రైతు సంఘం రెండవ మహాసభలు



సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, రైతు సంఘం శ్రీ సత్య సాయి జిల్లా కార్యదర్శి హరి, రైతు సంఘం శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న, ఉపాధ్యక్షులు ఏ మారుతి, సిఐటియు మండల కార్యదర్శి ఆయుబ్ ఖాన్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి మండల కార్యదర్శి సుధాకర్ రెడ్డి, బుక్కపట్నం మండల కార్యదర్శి ఆంజనేయులు, తనకల్లు మండల కార్యదర్శి శివన్న, నల్లచెరువు శ్రీరాములు,

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి, పోలీసుల దర్యాప్తు



శ్రీకాళహస్తి (తొట్టంబేడు) మే 25 (మనసులో మాట) : తొట్టంబేడు మండలం శివనాథపురం గ్రామానికి చెందిన ఎం.డి. రమేష్ (35) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. కుటుంబ సభ్యుల కథనం మేరకు రమేష్‌కు మద్యపానం అలవాటు ఉన్నట్లు తెలిసింది. ఈ నెల 24వ తేదీ మధ్యాహ్నం శ్రీకాళహస్తి ఎంజీఎం ఆసుపత్రి వద్ద చివరిసారిగా కనిపించిన రమేష్, అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అదే రోజు రాత్రి సుమారు 8.30 గంటల సమయంలో అపస్మారక స్థితిలో ఉన్న రమేష్‌ను అంబులెన్స్ ద్వారా శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అనంతరం కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకెళ్లగా రాత్రి 10.30 గంటల సమయంలో మృతి చెందినట్లు తెలిపారు. రమేష్‌ను ఆసుపత్రికి ఎవరు తరలించారు, ఆయన మరణానికి గల అసలు కారణం ఏమిటనే విషయాలపై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై కేసు నమోదు చేసిన ఎస్సై బాలకృష్ణ తన సిబ్బందితో  దర్యాప్తు చేపట్టారు.

# ఎమ్మెల్యే పులివర్తి నాని అహంకారానికి.. జనసేన నేత చెప్పుతో కౌంటర్..

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 25
చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి తొండవాడలో బిగ్ షాక్ తగిలింది.. ఆయన గ్రామంలో వుండగానే కూటమిలో భాగమైన జనసేన నేత మురళీ రెడ్డి చెప్పు చేతబట్టుకుని దూసుకెళ్లాడు.. గత ఎన్నికల్లో 566 ఓట్ల మెజార్టీ ఇచ్చిన మా గ్రామాన్ని పాకిస్థాన్తో పోల్చాడు.. చెప్పుతో కొడతా నా కొడుకుని.. పాకిస్థాన్తో పోల్చి మా ఊరుని అవమానించిన నువ్వు ఎలా మా ఊరు వస్తావు.. ఇక ఇక్కడ అడుగు పెట్టొద్దు..!" అంటూ ఆగ్రహంతో ఊగిపోయాడు. నడిరోడ్డుపై పట్టపగలు అందరూ చూస్తుండగానే చెప్పు చేతికి తీసుకుని కొట్టడానికి వెళ్లిన అతన్ని గ్రామస్తులు అడ్డుకుని వెనక్కు తీసుకురావడం.. వంటి వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఎమ్మెల్యే పులివర్తి నానీపై కూటమిలో భాగమైన జనసేన నేతలు ఎలా రగిలిపోతున్నారో దీనిని బట్టే అర్థమవుతోంది. నిన్నటి ఎన్నికల్లో భారీ మెజారిటీ ఇచ్చిన గ్రామ ప్రజలే ఇప్పుడు బహిరంగంగా ఎదురు తిరగడం ఆయన అవినీతి, అక్రమాలకు అద్దంపడుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఏనాడు గ్రామానికి రాలేని నాని, తమ ఊరిని పాకిస్థాన్తో పోల్చుతూ పలుమార్లు అవహేళన చేసినట్లుగా జనసేనకు చెందిన మండల నాయకుడు మురళీరెడ్డి ముందుగానే సోషల్ మీడియాలో పోస్టులు పెట్టాడు. ఆ తరువాత కొద్దిసేపటికే ఎమ్మెల్యే నాని ఆ గ్రామానికి రావడంతో ఏ ఉద్దేశంతో తమ గ్రామంలో అడుగు పెట్టాడంటూ ప్రశ్నిస్తూనే చెప్పు చేతికి తీసుకుని దుర్భాషలాడుతూ ఆయన వున్న చోటుకు దూసుకువెళ్లేందుకు ప్రయత్నించడంతో గ్రామస్తులు అడ్డుకున్నారు. నడిరోడ్డుపై చెప్పు చేతబట్టుకుని ఎమ్మెల్యే నానీని నోటికివచ్చినట్టు బండ బూతులు తిడుతూ ఆగ్రహంతో ఊగిపోతున్న జనసేన నేత మురళీరెడ్డిని గ్రామస్తులు బలంవంతగా అక్కడ నుంచి తీసుకువెళ్లారు. ఆ తరువాత కొంత సేపటికి గ్రామంలో నుంచి ఎమ్మెల్యే నాని బయలుదేరి వెళ్లారు. ఆయన గ్రామం విడిచి వెళ్లిన కొద్ది సేపటికే ఆ వీడియోలు సోషల్ మీడియాలో హల్చల్ చేయడంతో చంద్రగిరి నియోజకవర్గం మొత్తం హాట్ టాపిక్‌గా మారింది.

### నానీపై కూటమి నేతల్లో పెరుగుతున్న ఆగ్రహం

చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, అతని కుటుంబం చేస్తున్న అవినీతి, అరాచకాలు, అక్రమాలు, దౌర్జన్యాలు, అహంకారానికి కూటమి పార్టీల నేతలు మండపడుతున్నారు. ఇప్పటికే చంద్రగిరి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జ్?జ దేవర మనోహర్ ఎమ్మెల్యే నాని అరాచకాలు, భూ కబ్జాలు, అవినీతిపై 15 పేజీలతో కూడిన ఒక పుస్తకం తయారు చేసి జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఫిర్యాదు చేశారు. ఆ తరువాత చంద్రగిరి మండలంలో జనసేనకు నాయకునిగా పనిచేస్తూ నానీ గెలుపుకు కష్టపడి పనిచేసిన మురళీరెడ్డి తొండవాడ నుంచి చంద్రగిరి వరకు రోడ్డు పక్కన ఏర్పాటు చేసియున్న ఎమ్మెల్యే పులివర్తి నానీ ఫ్లెక్సీలను కత్తితో కోసి తన ఆగ్రహాన్ని బహిరంగ పరిచారు. అంతకు ముందు బీజేపీ నేతలు కూడా నానీ అవినీతిపై తమ పార్టీ పెద్దలకు వివరించి ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా తమకు అహ్వానం పలకడం లేదని, అహంకార పూరిత మాటలతో బీజేపీని కించపరుస్తున్నట్టు ఫిర్యాదులు చేశారు. ఇకపోతే సీపీఐ నేత నారాయణ నాయకత్వంలోని కమ్యూనిస్టులు పులివర్తి నానీ భూ కబ్జాలపై ఇటీవల ఆందోళనలు చేపట్టి గళం విప్పారు. సీపీఎం నేతలు మీడియా వేదికగా భూ ఆక్రమణలపై ఎమ్మెల్యే నానీ పాత్రను ప్రశ్నించారు. ఇటీవల పలు చోట్ల తొండవాడ గ్రామాన్ని పాకిస్తాన్‌తో పోల్చుతూ అహంకారపూరితమైన మాటలు మాట్లాడిన పులివర్తి నానీ ఆదివారం అదే గ్రామానికి చెందిన ఓ వ్యాపారవేత్త ఇంటికి వచ్చారు. ఆ విషయం తెలుసుకున్న జనసేన నేత మురళీరెడ్డి ఆగ్రహంతో తన చెప్పు చేతబట్టుకుని నడిరోడ్డుపై ఆగ్రహంతో ఊగిపోయారు.

# మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు సంఘం డిమాండ్

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 25
ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సుమారు 40000 మంది రైతులు మామిడిపై ఆధారపడి బ్రతుకుతున్నారు. గత సంవత్సరం గిట్టుబాటు ధర లేక ప్రభుత్వ నాలుగు రూపాయలు ఇన్సెంటివ్ ఇచ్చి రైతులను ఆదుకున్నది. ఈ సంవత్సరం పంట దిగుబడి కూడా తగ్గింది. ఈ పరిస్థితుల్లో ధర  లేకుండా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పెట్టుబడులు విపరీతంగా పెరిగి ఎరువులు, పురుగుమందులు  , కవర్లు, సంవత్సరం అంతా నీటి పారుదల ఖర్చు తడిచి మోపెడవుతుంది . పురుగుమందులు ,ఎరువులు సబ్సిడీలో ఇవ్వాలని పలుమార్లు కోరుతున్నప్పటికీ  ఆచరణలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.ఈ పరిస్థితుల్లో గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని



రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ. పుల్లయ్య పి. హేమలత డిమాండ్ చేశారు. తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రంలో జరిగిన రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పంది కాళ్ళ మణి , జిల్లా ఉపాధ్యక్షుడు కే .రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు రైతుల వ్యతిరేకత

**- ఆందోళన బాట పట్టిన అన్నదాతలు**

వెంకటాచలం/?మనుబోలు, (మనసులో మాట) మే 25 : తమ జీవనోపాధిని దెబ్బతీసేలా ఉన్న రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటును వెంటనే నిలిపివేయాలని కోరుతూ మనుబోలు మండలం కొండూరు సత్రం వద్ద రైతులు సోమవారం భారీ నిరసన చేపట్టారు. ప్రాసెసింగ్ యూనిట్ రాకతో కండలేరు క్రీక్ కలుషితమై, తమ వ్యవసాయం మరియు రొయ్యల సాగు తీవ్రంగా దెబ్బతింటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.
?ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, కండలేరు క్రీక్ పరిసరాల్లో ప్రస్తుతం రొయ్యల సాగు ఆశాజనకంగా సాగుతోందని పేర్కొన్నారు. అయితే, ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసి, దాని నుంచి వెలువడే వ్యర్థ జలాలను క్రీక్‌లో వదలడం వల్ల నీరు విషపూరితంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది జలచరాలకే కాకుండా, ఆ నీటిని సాగుకు వినియోగించే రైతుల పంటలకు కూడా ప్రమాదకరమని వారు హెచ్చరించారు.పంచాయతీ అనుమతి లేకుండానే సంబంధిత యాజమాన్యం ప్రాసెసింగ్ యూనిట్ పనులు చేపడుతోందని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి తోడు, ఇప్పటికే కృష్ణపట్నం వద్ద కండలేరు ముఖద్వారం పూడికతో కుచించుకుపోయి, వరద నీరు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పుడు ఈ యూనిట్ వల్ల పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని పేర్కొన్నారు.ఈ ప్రాసెసింగ్ యూనిట్ వల్ల చిన్న, సన్నకారు రైతులు వరి పంటను కోల్పోవడమే కాకుండా, రొయ్యల సాగు కూడా పూర్తిగా దెబ్బతింటుందని రైతులు స్పష్టం చేశారు. ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటును తాము ఏ పరిస్థితుల్లోనూ అంగీకరించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.
?ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి,




క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిశీలించాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆక్వా రైతులు,అన్నదాతలు  తదితరులు పాల్గొన్నారు.

 మంగళవారం 26 మే 2026 

## గుక్కెడు నీళ్లు ఇవ్వండి అయ్యా !




బాలాయపల్లి (మనుసులో మాట) :-
తాగు నీటి మోటరు మర్మత్తులకు గురికావడంతో తిరుపతి జిల్లా బాలాయపల్లి మండలం జయంపు గ్రామం లో గత ఐదు రోజులు తాగు నీటికి అవస్థలు పడుతున్నా సంఘట న నెలకొంది. ఈ గ్రామంలో సుమారు 2000 వేలకు పేగా జీవనం సాగిస్తున్నారు. బింది నీళ్ళు కావాలంటే చేతి బోర్లు వద్దకు పరుగులు తీసి పూట గడుపుకుంటున్నారు. తాగునీటిని అందించే మోటర్ నాలుగైదు రోజులుగా రావడం లేదు. దీంతో గ్రామస్థులు నీటి కోసం సతమతమవుతున్నారు. తప్పని పరిస్థితుల్లో చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా చేతి బోరు వద్దకు పరుగులు తీయక తప్పడం లేదు. ఆటోలలో ద్విచక్ర వాహనాల్లో నీళ్లు తెచ్చుకొని పూట గడుపుకోవాలసిన పరిస్థితి నెలకొని ఉందని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు.

**అలంకర ప్రాయంగా తాగు నీటి మోటర్లు :-**
మండలం లోకి జయంపు పంచాయతీలో మేజరు పంచాయితి కావడం తాగునీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు తప్పడం లేదు. గత నాలుగు రోజులుగా తాగు నీటికి అవస్థలు తప్పడం లేదు. త్రాగునీటి కోసం వేసిన మోటార్లు అలంకార ప్రయంగా కనిపిస్తున్నాయి, సరిగ్గా పనిచేయడం లేదు. సంబంధిత అధికారులు మరమ్మత్తులు చేయకుండా కాలయాపన చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఒక పక్కా ఉక్కపోతా మరో పక్కా తాగు నీటికి తంటాలు జయంపు గ్రామస్తులు పడుతున్నారు. ఐదు రోజులు గా అవస్థలు పడుతున్నామని సంబంధిత అధికారులతో మాట్లాడిన మాటలకే పరిమితంగా ఉన్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గుక్కెడు నీటి కోసం కోటి అవస్థలు తప్పడం లేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు.
ఇకకైనా ఉన్నతాధికారులు స్పందించి జయంపు పంచాయతీలో త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**రెండు రోజులలో పరిష్కారం చేస్తా... ఎంపిడిఓ :-**
జయంపు గ్రామంలో రెండు మోటర్లు ఉన్నాయి. ఒక మోటర్ మర్మత్తులకు గురి అయింది. మర్మత్తులు చేయించాను వెంటనే మరోకటి మర్మత్తులకు గురి కావడంతో రెండు రోజులలో తాగు నీటి సమస్యలేకుండా చూస్తామని ఎంపిడిఓ నారాయణ తెలిపారు.

## నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సంచలన మీడియా సమావేశం

**రేపు ఉదయం 10 గంటలకు**



వేదిక: ఎమ్మెల్యే కార్యాలయంలోనెల్లూరు జిల్లా బ్యూరో ( మనసులో మాట ) మే 25: ప్రస్తుత రాజకీయ పరిణామాలు, కోటంరెడ్డి కుమార్తె సాయి వైష్ణవి రాజకీయాల పట్ల ఆసక్తిగా ఉండటం, రాజకీయ ప్రవేశం, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే టికెట్ ఎవరికీ ఇస్తారన్న అనేక ప్రశ్నలు జిల్లా వ్యాప్తంగా నెలకొన్న నేపథ్యంలో రేపు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఓ సంచలన ప్రకటన చేయనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

# ముత్యపుపందిరిపై భక్తులను కటాక్షించిన శ్రీ గోవిందరాజస్వామి

















తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 25
తిరుపతిలోని శ్రీ. గోవిందరాజస్వామివారి బ్రహ్మోత్సవాల్లో మూడో రోజైన సోమవారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారు ముత్యపుపందిరి వాహనంపై భక్తులకు దివ్య దర్శనమిచ్చి అభయానుగ్రహాలు ప్రసాదించారు. రాత్రి 7 గంటలకు ప్రారంభమైన వాహనసేవలో గోవింద నామస్మరణలు, మంగళవాయిద్యాలు, వేదఘోషల నడుమ తిరుపతి మాడవీధులు భక్తిరసంతో పరవశించాయి.
నిత్యాలంకార ప్రియు డైన శ్రీనివాసుడు ప్రతిరోజూ భిన్న అలంకారాలలో భక్తులను అలరిస్తుం టాడు. ముత్యపుపందిరిపై వెలసిన స్వామివారి దివ్య మంగళవిగ్రహం భక్తులకు అపారమైన ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించింది. జ్యోతిషశాస్త్రం లో చంద్రునికి ప్రతీకగా భావించే ముత్యం చల్లదనానికి, శాంతికి సంకేతం. సముద్రగర్భం ప్రసాదించిన అమూల్య రత్నాలైన ముత్యాల కాంతుల మధ్య నిలిచిన శ్రీహరి దర్శనం భక్తుల తాపత్రయాలను తొలగించి, జీవితాల్లో ప్రశాంతతను, సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుందనే విశ్వాసం భక్తుల్లో వెల్లివిరిసింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాల్గవ రోజైన మంగళవారం ఉదయం కల్పవృక్ష వాహనంపై, రాత్రి సర్వభూపాల వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు.
ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ పెద్ద జీయర్ స్వామి,
శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి, టిటిడి డిప్యూటీ ఈవో శ్రీమతి వి.ఆర్. శాంతి, ఏఈవో శ్రీ ఏబీ నారాయణ చౌదరి, ఏవీఎస్వో శ్రీ ఆర్. శ్రీనివాసరావు, సూపరింటెండెంట్లు శ్రీ శేషగిరి, శ్రీ చిరంజీవి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయరావు, శ్రీ రంజిత్, పలువురు అధికారులు, శ్రీవారి సేవకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# స్విమ్స్ - ఎండోక్రైనాలజీ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ థైరాయిడ్ దినోత్సవం

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 25

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఎండోక్రైనాలజీ విభాగం ఆధ్వర్యంలో 'ప్రపంచ థైరాయిడ్ దినోత్సవం' ను స్విమ్స్ నందు నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ తెలియజేశారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా॥ ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ.. 'ప్రపంచ థైరాయిడ్ దినోత్సవంను 2008 నుండి ప్రతి సంవత్సరం మే 25వ తేదీన నిర్వహిస్తున్నారని తెలిపారు. థైరాయిడ్ గ్రంథి ప్రాముఖ్యత, థైరాయిడ్ వ్యాధి లక్షణాలు మరియు సరైన చికిత్సపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని స్విమ్స్ లో కూడా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం థీమ్ థైరాయిడ్ మరియు పోషణ అని, మన ఆహారపు అలవాట్లకు మరియు థైరాయిడ్ గ్రంథి సక్రమంగా పనిచేయడానికి మధ్యగల సంబంధాన్ని ఈ థీమ్ ద్వారా తెలియజేశారు. స్విమ్స్ డీన్ మరియు ఎండోక్రైనాలజీ విభాగాధిపతి డా॥ అలోక్ సచాన్ గారు మాట్లాడుతూ హైపోథైరాయిడిజం మరియు హైపర్ థైరాయిడిజం వంటి థైరాయిడ్ సమస్యలు అన్ని వయస్సుల వారిలో పెరుగుతున్నాయని పేర్కొన్నారు. హైపోథైరాయిడిజంలో అలసట, బరువు పెరగడం, మలబద్ధకం, చలిని తట్టుకోలేకపోవడం వంటి లక్షణాలు కనిపించే అవకాశం వుందని తెలిపారు. హైపర్ థైరాయిడిజంలో బరువు తగ్గడం, గుండె వేగంగా కొట్టుకోవడం, చేతులు వణకడం వంటి లక్షణాలు కనిపించవచ్చునని తెలియజేశారు. అదేవిధంగా హైపోథైరాయిడిజం మరియు హైపర్ థైరాయిడిజం ఉన్నవారిలో సరైన ఆహారపు అలవాట్ల



ప్రాముఖ్యతపై వివరించారు. ఎఫ్.ఎన్.ఎ.సి పరీక్ష ద్వారా క్యాన్సర్ గా నిర్ధారణ అయిన థైరాయిడ్ గడ్డలలో శస్త్రచికిత్స అవసరమవుతుందని తెలియజేశారు. అలాగే శ్వాసనాళం లేదా ఆహార నాళంపై ఒత్తిడి కలిగించే పెద్ద గోయిటర్లు ఉన్నపుడు శస్త్రచికిత్స చేయాల్సి ఉంటుందని తెలిపారు. మందులు మరియు రేడియో అయోడిన్ చికిత్సతో నియంత్రణలోనికి రాని హైపర్ థైరాయిడిజం కేసుల్లో కూడా శస్త్రచికిత్స ఒక ముఖ్యమైన చికిత్స విధానమని వివరించారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులకు థైరాయిడ్ పై అవగాహన క్విజ్ పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది.ఎండోక్రైనాలజీ విభాగపు అసోసియేట్ ప్రొ॥ డా॥ గాయత్రి, అసిస్టెంట్ ప్రొ॥ డా॥ మనోజ్ కుమార్ రెడ్డి, పి.జి. రెసిడెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించండి




వల్లూరు, మే 25 ( మనసులో మాట):


వల్లూరు జెడ్పీ పాఠశాలలో సోమవారం 'బడిపండుగ' నిర్వహించారు. ఎంపీడీవో రఘురాం మాట్లాడుతూ.. బడుల్లో నాణ్యమైన విద్య, ఉచిత పుస్తకాలు, యూనిఫాం, డిజిటల్ బోధన అందుతున్నాయన్నారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించి సర్కారీ విద్యను బలోపేతం చేయాలన్నారు. పిఎసిఎస్ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి, తహసిల్దార్ శ్రీవాణి, ఎంఈఓలు కరిముల్లా, విజయరెడ్డి, హెడ్మాస్టర్ శ్రీనివాసులు, నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల విజయానికి సమన్వయంతో పనిచేయాలి













- **భక్తులకు సౌకర్యాలే ప్రథమం**
- **బ్రహ్మోత్సవాల్లో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి**
- **గరుడసేవ, రథోత్సవాలకు ఘన ఏర్పాట్లు : జెఈవో శ్రీ వి. వీరబ్రహ్మం**

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 25

నారాయణవనంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మే 28 నుండి జూన్ 5వ తేదీ వరకు జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలను భక్తిశ్రద్ధలతో, సమష్టి కృషితో అత్యంత వైభవంగా నిర్వహించాలని టిటిడి జెఈవో శ్రీ వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఆలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జెఈవో మాట్లాడుతూ, మే 28న జరిగే ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడతామని తెలిపారు. జూన్ 1న గరుడవాహన సేవ, జూన్ 4న రథోత్సవం మరియు కళ్యాణోత్సవం, జూన్ 5న చక్రస్నానం బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన, వైభవోపేతమైన ఘట్టాలని పేర్కొన్నారు. ఈ ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శ్రీవారి కల్యాణోత్సవంను ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయాలని సూచించారు.ఆలయ రథం స్థితిని పూర్తిగా పరిశీలించి ట్రయల్ రన్ నిర్వహించాలని, వాహన సేవలకు అవసరమైన తండ్లు, ఘటాటోపం సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

రద్దీని దృష్టిలో ఉంచుకుని స్కౌట్స్, శ్రీవారి సేవకులను తగిన సంఖ్యలో అందుబాటులో ఉంచాలని చెప్పారు. భక్తులకు అన్నప్రసాదాల పంపిణీ, పంచగవ్య ఉత్పత్తుల విక్రయాలు, ఆలయానికి అవసరమైన ఇత్తడి పాత్రలు, పోటు కార్మికుల ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూల్ పెయింటింగ్, త్రాగునీటి సదుపాయాలు, రంగవల్లులు, డ్రైనేజీ, పారిశుధ్య పనులను పూర్తి చేయాలని తెలిపారు. రద్దీ రోజుల్లో వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆకర్షణీయమైన విద్యుత్ అలంకరణలు, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్, పెండింగ్ ఇంజినీరింగ్ పనులను మే 27వ తేదీ నాటికి పూర్తి చేయాలని సూచించారు.ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో భజనలు, కోలాటాలు, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి నారాయణవనంలో భక్తి పారవశ్యాన్ని మరింత పెంపొందించాలని జెఈవో పేర్కొన్నారు.

అనంతరం జెఈవో మాడవీధులు, ఇంజినీరింగ్ పనులను పరిశీలించి, భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు

. అనంతరం ఆలయంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, డిప్యూటీ ఈవో శ్రీ సెల్వం, విజివో శ్రీ గిరిధర్, ప్రధాన వైద్యాధికారి డా. ఎస్. కుసుమ కుమారి, ఎస్ ఈ -3 శ్రీ జయరాం నాయక్, డీఈలు శ్రీమతి సరస్వతి, శ్రీ రవిశంకర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# గోవధ చట్టాలు పక్కాగా అమలు కావాలి

### ముస్లిం మత పెద్దలతో సీఐ మురళీకృష్ణ కీలక సమావేశం

సూళ్లూరుపేట మే 25(మనసులో మాట)మత పెద్దలతో పోలీసుల భేటీ.. పండుగ వేళ ఆ పొరపాట్లు చేయొద్దంటూ ఆదేశాలుప్రభుత్వ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్‌లో సోమవారం ముస్లిం మత పెద్దలతో సీఐ ఎం.మురళీకృష్ణ, ఎస్ఐ అజయ్ కుమార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాబోయే బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో, మత సామరస్యంతో జరుపుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ప్రభుత్వ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని అధికారులు స్పష్టం చేశారు. ముఖ్యంగా గోవధ నిరోధక చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని, ఎవరూ చట్టాన్ని అతిక్రమించకూడదని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పండుగ వేడుకల సమయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సంఘటనలు చోటుచేసుకున్నా స్వయంగా నిర్ణయాలు తీసుకోకూడదని అధికారులు తెలిపారు. ఏ చిన్న సమస్య ఉన్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని మత పెద్దలకు సూచించారు.

## అమ్మవారి సేవలో విజయానంద రెడ్డి



గంగాధరనెల్లూరు, మే 25 (మనసులోమాట):
వెదురుకుప్పం మండలం పచ్చికాపల్లం మహాభారత ఉత్సవాల్లో భాగంగా మిట్టపల్లి పురుషోత్తం రెడ్డి, మాజీ ఎంపిటిసి గురవా రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం అమ్మవారికి చిత్తూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ఎంసీ విజయానందరెడ్డి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఆయనకు పూర్ణకంతో స్వాగతం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. ప్రత్యేక ప్రసాదాలను అందించారు. కసవ నూరు గ్రామానికి చెందిన మిట్టపల్లి పంకజ, పురుషోత్తం రెడ్డి. ఆలయ ధర్మకర్త చంద్రా రెడ్డి, నాయకులు బీమశంకర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సురేష్ రెడ్డి, రోశయ్య, నాగరాజు, ఈశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## టిటిడి ఉద్యోగి నిజాయితీ

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 25 తిరుమల పద్మావతి అతిథిగృహం సూపరింటెండెంట్ డి. భాస్కర్ నాయుడు అప్రమత్తతతో భక్తుడు పోగొట్టుకున్న రూ.4 లక్షల విలువైన బంగారు గొలుసు తిరిగి అందించారు.గుంటూరు జిల్లాకు చెందిన వై. నాగరాజు సన్నిధానం గది నంబర్-5 వద్ద గొలుసు పోగొట్టుకోగా, సిబ్బంది దానిని భద్రపరిచి ధృవీకరణ అనంతరం యజమానికి అప్పగించారు. దీంతో భక్తుడు టీటీడీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## తాసిల్దార్ కార్యాలయంలో సూపర్ వైజర్ లతో సమావేశం



పలమనేరు మే 25 ( మనసులో మాట): స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం జనగణన కార్యక్రమంలో భాగంగా ఎనిమి లెటర్లు, సూపర్వైజర్లతో సమావేశాన్ని తాసిల్దార్ ఇన్బనాధన్, ఎంపీడీవో భాస్కర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... జనగణనలో భాగంగా ప్రతి నివాసం వద్దకు వెళ్లి నమోదు చేయాలి. అదేవిధంగా హాస్టల్లో, ఇన్స్టిట్యూషన్స్ లలో ఎక్కడైనా వదిలేసి ఉంటే వాటిని కూడా నమోదు చేయాలని వారు సూచించారు. జనగణన లో పారదర్శకంగా చేపట్టాలని ఎనిమినేటర్లకు సూపర్వైజర్లకు తెలియజేశారు. జనగణనలో ఎక్కడా కూడా వదలకుండా చూడాలని తెలిపారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని దర్శించుకున్న ప్రముఖ సినీనటి జయప్రద



శ్రీకాళహస్తి మే 25 (మనసులో మాట) : ప్రముఖ సినీనటి జయప్రద సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి శ్రీకాళహస్తేశ్వర టెంపుల్ ను సందర్శించి శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న జయప్రదకు దేవస్థానం ఈవో వెంకటేశులు, పాలకమండలి చైర్మన్ కొట్టె సాయి, సభ్యులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి దర్శనం కల్పించారు.ఈ సందర్భంగా జయప్రద కుటుంబ సభ్యులతో కలిసి రూ.5,000 ప్రత్యేక రాహు--కేతు పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆలయ వేద పండితులు వేదాశీర్వచనం అందజేయగా, స్వామివారి అనుగ్రహం అందరికీ ఉండాలని ప్రార్థనలు చేశారు. దర్శనానంతరం దేవస్థానం అధికారులు వారికి స్వామి, అమ్మవార్ల తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

# కందుకూరు నియోజకవర్గ పరిశీలకులుగా.... టిడిపి రాష్ట్ర కార్యదర్శి- కార్యదర్శి- మట్టం.శ్రావణి రెడ్డి

- కందుకూరు -ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి మట్టం శ్రావణి

-ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మట్టం శ్రావణి రెడ్డి



నెల్లూరు /,గూడూరు, మే -25, ( మనసులో మాట ) :
నెల్లూరు జిల్లా, గూడూరు నియోజకవర్గమునకు చెందిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి ని , ప్రకాశం జిల్లా కందుకూరు నియోజకవర్గం పరిశీలకులుగా, తెలుగుదేశం పార్టీ అధిష్టానం నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువా కప్పి, పుష్ప గుచ్చం అందజేసి ఎమ్మెల్యే ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా త్వరలో జరగనున్న టిడిపి మహానాడు సన్నాహక కార్యక్రమాలు గురించి ఎమ్మెల్యేని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగామట్టం. శ్రావణి రెడ్డి మాట్లాడుతూ
నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు గాను బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని తెలుగుదేశం పార్టీకి రుణపడి ఉంటానని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన టిడిపి జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, టిడిపి నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ కి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిశీ సునీల్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు.

# సామరస్య వాతావరణంలో బక్రీద్



వల్లూరు, మే 25 ( మనసులో మాట):
రాబోయే బక్రీద్ పండుగను దృష్టిలో పెట్టుకుని వల్లూరు పోలీస్ స్టేషన్‌లో సోమవారం సాయంత్రం పోలీసులు పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. అన్ని మతాలకు చెందిన పెద్దలు, ముస్లిం మత నాయకులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మోహన్ మాట్లాడుతూ.. బక్రీద్ పండుగ ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే పవిత్ర పండుగ అని తెలిపారు. త్యాగం, ప్రేమ, సహనం, మానవత్వానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగను ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ సామాజిక సామరస్యాన్ని కాపాడాలని కోరారు. పండుగ సందర్భంగా ఎలాంటి అపోహలు, వివాదాలకు తావు ఇవ్వకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అసత్య ప్రచారాలను నమ్మరాదని స్పష్టం చేశారు. ఎటువంటి అనుమానాస్పద సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల భద్రత కోసం పోలీసులు ప్రత్యేక బందోబస్తు చర్యలు చేపడుతున్నారని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.అనంతరం ఎస్సై శివ నాగిరెడ్డి మాట్లాడుతూ.. మత సామరస్యాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. బక్రీద్ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటూనే చట్టాలను గౌరవించాలని సూచించారు. ముఖ్యంగా యువత శాంతిభద్రతలకు భంగం కలిగించే పోస్టులు, సోషల్ మీడియా సందేశాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. పండుగ రోజున భద్రతా ఏర్పాట్ల విషయంలో పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ముస్లిం సోదరులు జరుపుకునే ఈ పండుగ వల్లూరు మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.
ఈ సమావేశంలో పాల్గొన్న ముస్లిం మత పెద్దలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల ప్రముఖులు పోలీసుల సూచనలకు తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఏసిఎస్ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు రైతుల వ్యతిరేకత

## - ఆందోళన బాట పట్టిన అన్నదాతలు

వెంకటాచలం/?మనుబోలు, (మనసులో మాట) మే 25 :
తమ జీవనోపాధిని దెబ్బతీసేలా ఉన్న రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటును వెంటనే నిలిపివేయాలని కోరుతూ మనుబోలు మండలం కొండూరు సత్రం వద్ద రైతులు సోమవారం భారీ నిరసన చేపట్టారు. ప్రాసెసింగ్ యూనిట్ రాకతో కండలేరు క్రీక్ కలుషితమై, తమ వ్యవసాయం మరియు రొయ్యల సాగు తీవ్రంగా దెబ్బతింటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

?ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, కండలేరు క్రీక్ పరిసరాల్లో ప్రస్తుతం రొయ్యల సాగు ఆశాజనకంగా సాగుతోందని పేర్కొన్నారు. అయితే, ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసి, దాని నుంచి వెలువడే వ్యర్థ జలాలను క్రీక్‌లో వదలడం వల్ల నీరు విషపూరితంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది జలచరాలకే కాకుండా, ఆ నీటిని సాగుకు వినియోగించే రైతుల పంటలకు కూడా ప్రమాదకరమని వారు హెచ్చరించారు.పంచాయతీ అనుమతి లేకుండానే సంబంధిత యాజమాన్యం ప్రాసెసింగ్ యూనిట్ పనులు చేపడుతోందని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి తోడు, ఇప్పటికే కృష్ణపట్నం వద్ద కండలేరు ముఖద్వారం పూడికతో కుచించుకుపోయి, వరద నీరు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పుడు ఈ యూనిట్ వల్ల పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని పేర్కొన్నారు.




ఈ ప్రాసెసింగ్ యూనిట్ వల్ల చిన్న, సన్నకారు రైతులు వరి పంటను కోల్పోవడమే కాకుండా, రొయ్యల సాగు కూడా పూర్తిగా దెబ్బతింటుందని రైతులు స్పష్టం చేశారు. ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటును తాము ఏ పరిస్థితుల్లోనూ అంగీకరించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

?ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి, క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిశీలించాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆక్వా రైతులు,అన్నదాతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు తుంగలోకి తొక్కుతూ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్స్ నిర్వహిస్తూ విద్యార్థుల దగ్గర నుండి అక్రమ ఫీజులు వసూలు చేస్తున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జాయింట్ కలెక్టర్ కి వినతి

పలమనేరు మే 25( మనసులో మాట):చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలలో కళాశాలలో ప్రభుత్వ నిబంధనలను ఏమాత్రం పాటించకుండా విచ్చలవిడిగా విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్లు చేస్తున్నారని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలకు ప్రభుత్వం నిబంధనలు ఏమాత్రం కనిపించకుండా పోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్,కార్పొరేట్, సంస్థల ఫీజుల దోపిడీకి అడ్డు లేకుండా పోయింది. ప్రభుత్వం నిర్ణయించినటువంటి ఫీజు నియంత్రణ ను ఏ మాత్రం లెక్క చేయకుండా వాళ్ళు ఇష్టానుసారంగా విద్యార్థుల దగ్గర నుంచి లక్ష రూపాయలు ఫీజులను వసూలు చేస్తూ ప్రభుత్వం నిబంధనలు తుంగలోకి తొక్కుతున్నారని ఆయన అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు,క ళాశాలలో సరైనటువంటి మౌలిక వసతులు లేకపోయినప్పటికీ లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలల్లో కొన్ని పాఠశాలలు అనుమతులు లేకపోయినా నడుపుతా ఉన్నారు. అనుమతులు ఒకచోట ఉంటే బిల్డింగు మరొకచోట పెట్టుకుని చాలావరకు ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలలు వారి ఇష్ట రాజ్యంగా నడుపుతున్నారు. ఈ విధంగా ప్రభుత్వం నిబంధనలను తుంగలోకి తొక్కుతున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు,క




ళాశాలపైన చర్యలు తీసుకుని ఆ పాఠశాలలను కళాశాలలను వెంటనే సీజ్ చేయవలసిందిగా ఆయన డిమాండ్ చేశారు. దీనికి స్పందిస్తూ జాయింట్ కలెక్టర్ ఈ విధంగా ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్నటువంటి పాఠశాలల లిస్టును తమ దృష్టికి తీసుకుని వస్తే ఆయా పాఠశాలల పైన కచ్చితంగా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం నిబంధనలు వ్యతిరేకంగా పనిచేస్తున్నటువంటి పాఠశాలలో, కళాశాలలో జాబితాను కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి ప్రభుత్వం నిబంధనలో పాటించినటువంటి విద్యా సంస్థల పైన చర్యలు తీసుకునే విధంగా ఏఐఎస్ఎఫ్ పోరాడుతుందని ప్రవీణ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యే ఉపాధ్యక్షులు సంజయ్ నాయకులు లిఖిత్ పాల్గొన్నారు.

# దుకాణాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి

## - పి.తిరుపాలు(పాములపాడు ఎస్ఐ)

మీడియా టైమ్స్ న్యూస్ పాములపాడు (మే-25):- పాములపాడు మండలం ప్రజల భద్రత, నేరాల నియంత్రణలో భాగంగా ప్రతి దుకాణంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై- పి.తిరుపాలు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన పాములపాడులోని, అన్ని దుకాణాల యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఎస్సై పి.తిరుపాలు మాట్లాడుతూ . నేరస్తులను గుర్తించి పట్టుకోవడంలో సీసీ కెమెరాల దృశ్యాలు కీలక ఆధారాలుగా ఉపయోగపడుతున్నాయని తెలిపారు.ప్రతి షాపు, వ్యాపార సముదాయంలో నాణ్యమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా దొంగతనాలు, ఇతర నేరాలను అరికట్టే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడానికి సీసీ కెమెరాల వ్యవస్థ అవసరమని సూచించారు అలాగే పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు



ప్రమాదాలపై ప్రజలకు జాగ్రత్తలు సూచించారు అనంతరం వ్యాపారులం దరికీ నోటీసులు జారీ చేశారు.

ప్రజలు, వ్యాపారులు పోలీసు శాఖకు సహకరించి తమ పరిసరాల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఎం.వి.రమణ, కానిస్టేబుల్ లు ఏ.ఖాజా, టావేశ్వర్, వ్యాపారస్తులు పాల్గొన్నారు

# ధ్వంసం చేసిన తోపుడుబండ్లకు తక్షణ నష్టపరిహారం చెల్లించాలి.

- అలిపిరి వద్ద యథావిధిగా అదే స్థలాల్లో వ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పించాలి.
- జెసిబీలతో చిరు వ్యాపారుల బతుకులు ధ్వంసం
- మహిళ చేయి విరగగొట్టిన ఘటనను ఖండిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సిఐటియు భారీ ధర్నా



తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 25
అలిపిరి ప్రాంతంలో దశాబ్దాలుగా తోపుడుబండ్లపై వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న పేద చిరు వ్యాపారుల జీవనాధారంపై మున్సిపల్ అధికారులు, పోలీసు యంత్రాంగం కలిసి జెసిబీలతో దాడి చేయడం దారుణమని సిఐటియు తీవ్రంగా ఖండించింది. శనివారం ఉదయం వందలాది మంది పోలీసులు, మున్సిపల్ అధికారులు స్పెషల్ ఫోర్స్, జెసిబిలు, ట్రాక్టర్లతో అలిపిరి వద్దకు చేరుకుని ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా తోపుడుబండ్లను ధ్వంసం చేసి, బండ్లపై ఉన్న సామాగ్రిని చెల్లాచెదురుగా విసిరేసి, బలవంతంగా ట్రాక్టర్లలో తీసుకెళ్లడం అమానుష చర్య అని నాయకులు తెలిపారు. ఈ దౌర్జన్యాన్ని అడ్డుకునేందుకు వెళ్లిన మహిళలు, వృద్ధులు అన్న తేడా లేకుండా తోసిపడేసి దాడి చేయడం, ఒక మహిళా చిరు వ్యాపారి చేయి విరిగేలా దాడి జరగడం తీవ్ర ఆందోళనకరమని నాయకులు పేర్కొన్నారు. పేదల జీవనాధారాన్ని కాపాడాల్సిన యంత్రాంగమే వారిపై దాడి చేయడం బాధాకరమని తెలిపారు. ఈ ఘటనకు నిరసనగా నేడు సోమవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. తోపుడుబండ్ల వ్యాపారస్తుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. బుజ్జి అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు జి. బాలసుబ్రమణ్యం, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ఆర్. లక్ష్మి, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎం. మాధవ కృష్ణ, నగర ఉపాధ్యక్షులు కే. వేణుగోపాల్ పాల్గొని ప్రసంగించారు. నాయకులు మాట్లాడుతూ -- అలిపిరి నుంచి జూపార్క్ వరకు గత 40 సంవత్సరాలుగా పేద చిరు వ్యాపారులు శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు పసుపు, కుంకుమలు, పండ్లు, జ్యూస్, టిఫిన్లు, భోజనాలు అతి తక్కువ ధరలకు అందిస్తూ సేవ చేస్తున్నారని తెలిపారు. బయట హోటళ్లలో అధిక ధరలకు విక్రయించే ఆహారాన్ని రూ.20, రూ.30లకే తాజాగా, పరిశుభ్రంగా అందిస్తూ భక్తుల ఆకలి తీర్చే పనిని ఈ పేదలు చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వాలు ఉపాధి కల్పించకపోయినా, ఉద్యోగాలు కోల్పోయిన వారు, పేద కుటుంబాలకు చెందిన వారు వడ్డీలకు అప్పులు తెచ్చుకుని స్వయం శక్తితో చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. అలాంటి పేదల జీవనాధారంపై జెసిబీలు నడపడం సరైన విధానం కాదని స్పష్టం చేశారు.

తిరుపతి నగరంలో ప్రభుత్వ స్థలాలు, ఫుట్‌పాత్‌లు, రహదారులు పెద్ద ఆక్రమణలకు గురవుతున్నా మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. స్కూళ్లు, కాలేజీలు, పెద్ద హోటళ్లు, షాపింగ్ మాల్స్ ఆక్రమణలపై చర్యలు లేకుండా కేవలం పేద చిరు వ్యాపారులపై మాత్రమే చర్యలు తీసుకోవడం వివక్షపూరిత వైఖరికి నిదర్శనమని తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసిన ఈట్ ఫుడ్ సెంటర్‌కు లాభాలు చేకూర్చేందుకు ఉద్దేశపూర్వకంగానే అలిపిరి చిరు వ్యాపారుల బండ్లపై జెసిబీలు నడిపారని నాయకులు ఆరోపించారు. ఈట్ ఫుడ్ వ్యాపారాల ప్రయోజనాల కోసం 40 ఏళ్లుగా జీవనోపాధి పొందుతున్న పేద కుటుంబాలను రోడ్డున పడేయడం ప్రజా వ్యతిరేక చర్య అని పేర్కొన్నారు. ధ్వంసం చేసిన తోపుడుబండ్లు వెంటనే అప్పగించాలని, బండ్లు మరియు సామాగ్రికి పూర్తి నష్టపరిహారం చెల్లించాలని, గతంలో మాదిరిగానే ప్రస్తుతం వ్యాపారం చేస్తున్న అదే స్థలాల్లో యథావిధిగా వ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం గ్రీవెన్స్‌లో డీఆర్‌ఓకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నేతలు పి మునిరాజ పి రమేష్ ఆనంద్ మురళి సురేష్ విజయ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 423 అర్జీలు

## పిజిఆర్ఎస్ అర్జీలకు సకాలంలో నాణ్యమైన పరిష్కారం చూపాలి

## -జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు





తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 25
పిజిఆర్ఎస్ అర్జీలకు సకాలంలో నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో డి.ఆర్.ఓ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీదారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు.

ఈ సందర్భంగా పీజీఆర్ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీజీఆర్ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

డి ఆర్ ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు శివశంకర్ నాయక్, భరత్ నాయక్, రోజ్ మాండ్ లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు: రెవెన్యూ-246, సర్ఫ్ -- 21, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -17, పోలీస్ శాఖ -18, పంచాయతీ రాజ్ -24, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ -5, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ -2, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ -1, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ -16, మైనస్ అండ్ జియాలజీ -5, రూరల్ డెవలప్మెంట్ -6, ఎస్ జి ఎస్ డబ్ల్యూ -2, విద్యుత్ శాఖ -7, ఆర్ టి సి -1, పౌర సరఫరాల శాఖ -3, తుడా -1, గ్రౌండ్ వాటర్ -1, స్కూల్ ఎడ్యుకేషన్ -9, ఏ పి రెసిడెన్షియల్ స్కూల్స్ -9, నీటి వనరులు -9, ఆర్ అండ్ బి -1, ఎక్సైజ్ -1, ఉద్యాన శాఖ -2, ఎల్ డి ఎం -1, అటవీ శాఖ -3, వికలాంగుల శాఖ -1, కుటుంబ సంక్షేమం -2, జాతీయ రహదారులు -1, ఉన్నత విద్య -1, కార్మిక శాఖ -1, పౌర సరఫరా కార్పొరేషన్ -1, పశు సంవర్ధక శాఖ -1, వ్యవసాయ శాఖ -1, దేవాదాయ శాఖ -2, సమగ్ర శిక్ష -1, మొత్తం 423 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

# సేవే శ్వాసగా... ఆది దంపతుల జాతీయ పురస్కారాలు--2026 ఘన విజయం

## - ఎం.వి.రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవామూర్తుల సత్కారం -- రక్తదాన శిబిరం -- సాంస్కృతిక వైభవం.

నెల్లూరు జిల్లా బ్యూరో /కోట (మనసులో మాట ) మే 25:
ముప్పవరపు లీలామోహన్ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆది దంపతుల జాతీయ పురస్కారాలు--2026" కార్యక్రమం సేవా స్ఫూర్తి,సామాజిక బాధ్యత, సాంస్కృతిక వైభవాలకు ప్రతీకగా నిలిచింది. కోట మండలం విద్యానగర్‌లోని విద్యావికాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలో సోమవారం జరిగిన ఈ వేడుకకు మూడు రాష్ట్రాల నుంచి సేవామూర్తులు,కళాకారులు,విద్యావేత్తలు,సామాజిక కార్యకర్తలు,ప్రముఖులు పెద్దఎత్తున హాజరయ్యారు.స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు -- ఆదిలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరినీ భావోద్వేగానికి గురిచేసింది.తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయడం తన జీవిత లక్ష్యమని కార్యక్రమ సృష్టికర్త ముప్పవరపు లీలామోహన్ కృష్ణ పేర్కొన్నారు.

సేవామూర్తులకు జాతీయ పురస్కారాలుసామాజిక సేవ,విద్య,వైద్యం, జర్నలిజం,కళారంగం తదితర విభాగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న సేవామూర్తులకు "ఆది దంపతుల జాతీయ పురస్కారాలు--2026"ను ప్రముఖుల చేతుల మీదుగా ఘనంగా అందజేశారు.అవార్డు గ్రహీతలను ప్రశంసాపత్రాలు,జ్ఞాపికలతో సత్కరించడం కార్యక్రమానికి మరింత గౌరవాన్ని తెచ్చింది.మెగా రక్తదాన శిబిరం మెడి పల్స్ బ్లడ్ సెంటర్ సహకారంతో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో యువత, జిల్లా వాసులు, అవార్డు గ్రహీతలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం విశేషం. "ఒకరి రక్తదానం మరో ముగ్గురి ప్రాణాలను కాపాడుతుంది" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం సామాజిక చైతన్యానికి నిదర్శనంగా నిలిచింది.ఈ సందర్భంగా ముప్పవరపు లీలామోహన్ కృష్ణ మాట్లాడుతూ, "మన ఆరోగ్యం -- మన రక్షణ అనే సిద్ధాంతంతో ప్రజలకు సేవ చేయడం నాకు భగవంతుడు ఇచ్చిన అదృష్టం.నా తల్లిదండ్రులు నేర్పిన సేవా భావమే నాకు స్ఫూర్తి" అని భావోద్వేగంగా పేర్కొన్నారు.

---

జబర్దస్త్ దామోదర్ మ్యాజిక్ షో ఆకట్టుకుంది:
ప్రముఖ జబర్దస్త్ కళాకారుడు, మెజీషియన్ దామోదర్ తన అద్భుతమైన మ్యాజిక్ విన్యాసాలతో చిన్నారులు, అతిథులు, అవార్డు గ్రహీతలను విశేషంగా ఆకట్టుకున్నారు. ఆయన ప్రదర్శనలు సభలో నవ్వులు, ఆశ్చర్యాలు నింపుతూ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

---

కవితా గళంతో ఆకట్టుకున్న విజయసంకల్పం ప్రసాద్:

సీనియర్ ఫ్రీలాన్స్ పొయట్ జర్నలిస్ట్, ఉత్తమ కలం యోధ అవార్డు గ్రహీత విజయసంకల్పం ప్రసాద్ తన కవితలను స్పష్టమైన కంఠంతో సభలో చదివి వినిపించారు. ఆయన కవిత్వం సేవామూర్తుల సేవలను ప్రతిబింబిస్తూ సభలో ప్రత్యేక చైతన్యాన్ని నింపింది.

---

నాట్య ప్రదర్శనలు -- సాంస్కృతిక వైభవం:

ప్రత్యేక నాట్య ప్రదర్శనలు కార్యక్రమ వేదికకు మరింత కళాత్మక అందాన్ని తెచ్చాయి. చిన్నారుల నృత్యాలు, సాంస్కృతిక విన్యాసాలు ప్రేక్షకులను అలరించాయి. సేవా కార్యక్రమంతో పాటు కళలకు కూడా సముచిత స్థానం కల్పించడం విశేషంగా నిలిచింది.

---

ప్రముఖుల సమక్షంలో ఘన వేడుక:
స్థానిక ఎస్.ఐ. పవన్ సహా పలువురు ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని అభినందించారు. ఆది దంపతుల జీవిత విధానం, వారి విలువలు, కుటుంబ బంధాలు నేటి తరానికి ఆదర్శమని పలువురు కొనియాడారు.సేవను సంస్కారంగా, రక్తదానాన్ని మహాదానంగా, తల్లిదండ్రుల జ్ఞాపకాన్ని సమాజ సేవగా మలిచిన ఎం.వి.రావు ఫౌండేషన్ కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలిచిందని సభికులు ప్రశంసించారు.

# పాతవీరాపురంలో ఘనంగా ద్రౌపది ధర్మరాజుల బ్రహ్మోత్సవాలు



ఏర్పేడు మే 25 (మనసులో మాట) : ఎర్పేడు మండలం పాతవీరాపురం గ్రామంలో జరుగుతున్న 52వ ద్రౌపది ధర్మరాజుల బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శ్రీకృష్ణ, ద్రౌపతి, ధర్మరాజుల విగ్రహాలను గ్రామ పురవీధుల్లో వైభవంగా ఊరేగించారు. గ్రామస్తులు ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ గ్రామోత్సవ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొంగర కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ముని రంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ మునిరత్నం రెడ్డి, కావలి బాలాజీ, కొంగర దొరస్వామి రెడ్డి, కే ఆనంద్, ఆలయ పూజారి రవి తదితరులు పాల్గొన్నారు. భక్తుల రద్దీతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# బేటి బచావో -- బేటి పడావోపై అవగాహన కార్యక్రమం



శ్రీకాళహస్తి తొట్టంబేడు మే 25 (మనసులో మాట) : తొట్టంబేడు మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో సోమవారం బేటి బచావో -- బేటి పడావో, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీకాళహస్తి ఐసిడిఎస్ సీడీపీఓ శాంతి దుర్గ ఆదేశాల మేరకు ఐసిడిఎస్ సూపర్వైజర్ మారియమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా మారియమ్మ మాట్లాడుతూ బాలికల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, తల్లి--బిడ్డల సంరక్షణ, లైంగిక వేధింపులు, సైబర్ నేరాలపై మహిళలకు అవగాహన కల్పించారు. అలాగే పోక్సో, నిర్భయ చట్టాల ప్రాముఖ్యతను వివరించి, మద్యపానం, ధూమపానం వల్ల కలిగే అనర్థాల గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం నరసింహులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు మంజుల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ బడి ఈడు పిల్లల సర్వే నిర్వహణ



ఏర్పేడు 25 (మనసులో మాట) :
ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 4వ తేదీ నుండి జూన్ 19వ తేదీ వరకు నిర్వహిస్తున్న బడి ఈడు దివ్యాంగ పిల్లల నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం ఏర్పేడు మండలంలోని పాపానాయుడు పేట, మరిమంద్ర, వికృతమాల గ్రామాల్లో సర్వే నిర్వహించారు.ఈ సర్వే కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ సమన్వయకర్త చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులతో మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలను "భవిత కేంద్రాల్లో" చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐఈఆర్టీలు రమాదేవి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు విద్యతోపాటు క్రమశిక్షణ మౌలిక సదుపాయాలు

**చెన్నూరు మండల విద్యాశాఖ అధికారి గంగిరెడ్డి**





చెన్నూరు, మనసులో మాట,మే, 25,ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చక్కటి విద్యతోపాటు క్రమశిక్షణ మౌలిక సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నారని చెన్నూరు మండల విద్యాశాఖ అధికారి గంగిరెడ్డి పేర్కొన్నారు. బడి పండుగ కార్యక్రమంలో భాగంగా చెన్నూరు మండలం దవళతాపురం ప్రాథమిక పాఠశాల. ఎస్టీ కాలనీ ప్రాథమిక పాఠశాల లో సోమవారం ఎంఈఓ గంగిరెడ్డి ఆధ్వర్యంలో బడి పండుగ నిర్వహించారు. పాఠశాలలు మామిడి తోరణాలతో అలంకరించారు. రెండు పాఠశాలల విద్యార్థులు పురవీధుల గుండా ప్లే కార్డులు చేత పట్టుకొని ప్రైవేటు బడులు వద్దు ప్రభుత్వ బడులు ముద్దు అనే నినాదంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఐసిడిఎస్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పురవీధుల గుండా కొనసాగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి గంగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు మంచి రుచికరమైన భోజనం అందివ్వడం జరుగుతున్నదని అలాగే పాఠశాలలో విద్యార్థులకు ఉపయోగపడే కిడ్స్ పుస్తకాలు ఆటలు వస్తువులు యూనిఫారం షూలు అందివ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు చేర్పించేందుకు తల్లిదండ్రులు తగిన ప్రోత్సాహం కల్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు అంగన్వాడి విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## పాపానాయుడు పేట జెడ్పీ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఏర్పేడు మే 25 (మనసులో మాట) :
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాపానాయుడు పేటలో 2000-2001 విద్యాసంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల అనంతరం మళ్లీ కలుసుకుని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ రజతోత్సవ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య సాగాయి. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ప్రధానో పాధ్యాయులు, ఆనాటి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు మరియు పూర్వ విద్యార్థులు పాల్గొని పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ పాఠశాల రోజుల అనుభూతులను పంచుకుని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రవికుమార్, శశిధర్, రాజేష్, కరుణ, హరిహర ప్రసాద్, వేదవతి, రేవతి తదితర పూర్వ విద్యార్థులు ప్రత్యేకంగా కృషి చేశారు.

# ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో పొణకా ఆదిశేషారెడ్డి జ్ఞాపకార్థం పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర వస్తువుల పంపిణీ





గూడూరు ( మనసులో మాట ) మే 25:
నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలో సోమవారం ఉదయం మానవత్వం పరిమళించింది. స్థానిక ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో, కీర్తిశేషులు శ్రీ పొణకా ఆదిశేషారెడ్డి జ్ఞాపకార్థం, వారి కుమారుడు పొణకా మల్లికార్జున రెడ్డి పూర్తి ఆర్థిక సహకారంతో నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ప్రతి నెల నిర్వహించే సేవా కార్యక్రమాల్లో భాగంగా, సోమవారం ఉదయం 7 గంటలకు గూడూరులోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియం నందు ఈ కార్యక్రమం జరిగింది. నిత్యం పట్టణాన్ని శుభ్రం చేస్తూ, సమాజ సేవలో ముందంజలో ఉండే 15 మంది రోడ్లు ఊడ్చే సానిటరీ వర్కర్ల (పారిశుధ్య కార్మికుల) కుటుంబాలను గుర్తించి, వారికి నెలకు సరిపడా 18 రకాల నాణ్యమైన పలసరుకులను (నిత్యావసర వస్తువులను) అందజేశారు. ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ , పట్టణం క్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ, ప్రజలకు ఎలాంటి రోగాలు దరిచేరకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుతున్న శానిటరీ కార్మికుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. వారి సేవలను గుర్తించి, గౌరవించుకోవాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు.
సమాజంలో కష్టాల్లో ఉన్న నిరుపేదలను, ముఖ్యంగా నిరంతరం శ్రమిస్తూ పట్టణ పరిశుభ్రతకు పాటుపడే సానిటరీ వర్కర్లను ఆదుకోవడం అభినందనీయమని అన్నారు. ప్రగతి సేవా సంస్థ ముఖ్య ఉద్దేశమని, భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రగతి కుటుంబ సభ్యులు కాటూరి శ్రీనివాసులు కుమార్ నాయుడు శ్రీ చైతన్య శ్రీనివాసులు రాజశేఖర్ రెడ్డి శ్యామ్ కోట వెంకటేశ్వర్లు గోల్డ్ షాప్ మల్లికార్జున కృష్ణారెడ్డి విజయ్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఉలవపాళ్లలో ఎం ఎస్ ఎం ఈ ఇండస్ట్రియల్ పార్క్‌కు శంకుస్థాపన

**- అధికారులు, పార్టీ నాయకులుతో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి**

**- యువతకు ఉపాధి**

**- పరిశ్రమల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం..కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి**









నెల్లూరు జిల్లా బ్యూరో ( మనసులో మాట )మే 25: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించే దిశగా కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా నెల్లూరు జిల్లా,దగదర్తి మండలం ఉలవపాళ్ల గ్రామం సమీపంలో 21 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ప్రతిష్టాత్మక మీావీజు ఇండస్ట్రియల్ పార్క్‌కు సోమవారం కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు.రాష్ట్రవ్యాప్తంగా 38 మీావీజు గ్రోత్ సమ్మిట్ పార్కులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడ నుంచి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేయగా, ఉలవపాళ్లలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అధికారులు,పార్టీ నాయకులు, పారిశ్రామికవేత్తలు,వ్యాపారవేత్తలు మరియు స్థానిక ప్రజలతో కలిసి సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోందన్నారు. ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం అందించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు విస్తృతంగా పెరుగుతాయని తెలిపారు. స్థానిక యువత ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన అవసరం లేకుండా స్వగ్రామాల్లోనే ఉపాధి పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.కావలి నియోజకవర్గంలో పరిశ్రమలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, రామాయపట్నం పోర్టు, పారిశ్రామిక కారిడార్, వివిధ ఇండస్ట్రియల్ ప్రాజెక్టులు ప్రాంత రూపురేఖలను పూర్తిగా మార్చబోతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం పారిశ్రామిక హబ్‌గా ఎదగనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఉలవపాళ్ల మీావీజు పార్క్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే వారికి రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, నీటి సరఫరా వంటి అన్ని మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు 75 శాతం వరకు సబ్సిడీతో పాటు భూమి కొనుగోలు ఖర్చుపై గరిష్టంగా రూ.25 లక్షల వరకు రాయితీలు అందించనున్నట్లు వెల్లడించారు.ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, చిన్నతరహా తయారీ పరిశ్రమలు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు సహా వివిధ రంగాలకు చెందిన సంస్థలు ఈ పార్క్‌లో ఏర్పాటుకు ముందుకు రావచ్చని ఎమ్మెల్యే తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే వారికి విద్యుత్ కనెక్షన్లు, బ్యాంకు రుణాలు, రిజిస్ట్రేషన్ ఫీజులు తదితర అంశాల్లో ప్రత్యేక రాయితీలు కల్పించనున్నట్లు చెప్పారు.యువత కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా వ్యాపార వేత్తలుగా ఎదగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబంలో కనీసం ఒకరు అయినా వ్యాపారవేత్తగా ఎదిగితే ఆ కుటుంబంతో పాటు మరెందరికో ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు న్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని యువత ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వ్యాపారవేత్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఎర్రజెండా ఎగిరిన చోట ఇళ్ల స్థలాలు ఇవ్వరా?

– తాసిల్దార్‌కు టీఎల్ వెంకటేష్ అల్టిమేటం




కంభంవారిపల్లె, మనసులో మాట మే 25:
కె.వి.పల్లిలో గిరిజనులకు ఇళ్ల స్థలాల సమస్యపై సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్ గిరిజనులతో కలిసి సోమవారం తాసిల్దార్ నరేంద్ర కుమార్‌ను కలిశారు. గతంలో రోడ్డు పక్కన గుడిసెలు వేసుకున్న గిరిజనులను జీర్ణించుకోలేని కొందరు అగ్రవర్ణాల వారు వాటిని పీకేయడంతో, 4 ఏళ్ల క్రితం సీపీఐ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు నాటి తిరిగి గుడిసెలు వేయించామని వెంకటేష్ తెలిపారు. "కలెక్టర్ గారు 'అర్హులందరికీ స్థలాలు ఇవ్వండి' అని చెప్పినా, 4 ఏళ్లుగా కింది అధికారులు పట్టించుకోలేదు. వర్షం వస్తే గుడిసెల్లో ఉండలేని దుస్థితి. మీరైనా ఈసారి కచ్చితంగా న్యాయం చేయాలి" అని తాసిల్దార్‌ను కోరారు. వెంటనే స్పందించిన తాసిల్దార్ గారు సంబంధిత వీఆర్‌ఓను పిలిచి గిరిజనుల సమక్షంలోనే మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 21 ప్రకారం గౌరవంగా జీవించడం వారి హక్కు అని గుర్తుచేశారు. అర్హుల జాబితా తయారు చేసి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కచ్చితంగా న్యాయం చేస్తామని గిరిజనులకు హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారం కాకపోతే కలెక్టర్‌ను కలిసి, ఆందోళన చేపడతామని వెంకటేష్ హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి రాష్ట్ర సమితి సభ్యురాలు పెద్దిరెడ్డి కవిత రెడ్డి గిరిజన మహిళలు, నాయకులు పాల్గొన్నారు

## శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు





శ్రీకాళహస్తి మే 25 (మనసులో మాట) : కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రాం మోహన్ నాయుడు సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి శ్రీకాళహస్తేశ్వర టెంపుల్ ను సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి శ్రీమతి బొజ్జల రిషితా రెడ్డి ఆలయ అధికారులతో కలిసి మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీజ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి, ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.దర్శనానంతరం ఆలయ వేద పండితులు మంత్రివర్యులకు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం రిషితా రెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు.

# నకిలీ విలేకరులు, అనధికార యూట్యూబ్ ఛానల్స్ పై చర్యలు తీసుకోవాలి

**అడిషనల్ ఎస్పీ సౌజన్య ని కలిసి వినతిపత్రం సమర్పించిన వీడియో జర్నలిస్టులు...**




నెల్లూరు జిల్లా బ్యూరో ( మనసులో మాట ) మే 25: ప్రజలను ఇబ్బందులు పెడుతూ, అక్రమ వసూళ్లకు పాల్పడుతూ, బెదిరింపులకు దిగుతున్న నకిలీ విలేకరులు, అనధికార యూట్యూబ్ ఛానల్ లపై చర్యలు తీసుకోవాలని నెల్లూరు జిల్లా అడిషనల్ ఎస్పీ సౌజన్య గారికి వినతిపత్రం సమర్పించారు నెల్లూరు జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా వీడియో జర్నలిస్టులు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అనధికారిక యూట్యూబ్ ఛానల్లో నకిలీ విలేకరులు వ్యవహరిస్తున్న తీరును అడిషనల్ ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా వాణిజ్య, వ్యాపార సముదాయాల వద్దకు వెళ్లి తాము మీడియా అంటూ చెప్పుకొని బెదిరింపులకు దిగుతూ వారి దగ్గర నుంచి నగదు వసూలు చేసేంతవరకు తీవ్ర ఇబ్బం దులకు గురి చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఇలాంటి అనేక ఘటనలు తమ దృష్టికి వచ్చాయని, నెల్లూరు లో ఇలాంటి నకిలీ విలేకరులు అనధికార యూట్యూబ్ ఛానల్ ను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. స్పందించిన అధనపు ఎస్పీ సౌజన్య గారు దీనిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని, మీడియా పేరు చెప్పి ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే కచ్చితంగా సంబంధిత బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## పేదలకు అన్నదానం: సుమిత్రమ్మ వర్ధంతి సందర్భంగా అన్న క్యాంటీన్ లో భోజనాలు ఏర్పాటు చేసిన తనయుడు గోపినాథ్ రెడ్డి



పీలేరు, మనసులో మాట మే 25 "అమ్మ జ్ఞాపకార్థం చేసే సేవే నిజమైన నివాళి" అని రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.వి. గోపినాథ్ రెడ్డి అన్నారు. తన తల్లి, దివంగత టి.వి. సుమిత్రమ్మ 9వ వర్ధంతి సందర్భంగా ఆయన పీలేరు పట్టణంలోని అన్న క్యాంటీన్ లో వెయ్యి మంది నిరుపేదలకు ఉచితంగా రుచికరమైన భోజనం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. దివంగత మున్సిపల్ ఇంజనీర్ టి.వి. రాఘవ రెడ్డి గారి సతీమణి, దివంగత టి.వి. సుమిత్రమ్మ గారి వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం పీలేరు మార్కెట్ యార్డ్ ఆవరణలోని అన్న క్యాంటీన్ వద్ద ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని వారి కుమారుడు టి.వి. గోపినాథ్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ "మా అమ్మ సుమిత్రమ్మ, నాన్న రాఘవ రెడ్డి గారు జీవితాంతం నిస్వార్థ సేవకు కట్టుబడి ఉన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా, అమ్మ వర్ధంతి రోజున పేదల ఆకలి తీర్చడం కంటే గొప్ప నివాళి మరొకటి లేదు. అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు అన్నం పెట్టే భాగ్యం కలిగినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. అన్న క్యాంటీన్‌కు వచ్చిన వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలు, కూలీలు, ఆటో డ్రైవర్లు సుమారు వెయ్యి మందికి స్వయంగా భోజనం వడ్డించి గోపినాథ్ రెడ్డి వారి ఆశీస్సులు అందుకున్నారు. లబ్ధిదారులు సుమిత్రమ్మ దంపతులను స్మరించుకుంటూ గోపినాథ్ రెడ్డి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనవరాలు రిషిత, ముని మనవరాలు యోక్షిత, కుటుంబ సభ్యులు, స్థానిక ప్రముఖులు, వసంతాల రాజా, పురుషోత్తం రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'అంతర్జాతీయ కనిపించని చిన్నారుల దినోత్సవం"






చెన్నూరు, మనసులో మాట, మే,25, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, డాక్టర్ సి.యామిని, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు మరియు గౌరవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి
కమ్ ×/ఏ సెక్రటరీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప శ్రీమతి జి.సి. ఆసిఫా సుల్తానా వారి సూచనల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులచే చెన్నూరు మండలం ఎస్సీ కాలనీ నందు సోమవారం ?"అంతర్జాతీయ కనిపించని చిన్నారుల దినోత్సవం" మరియు నల్సా పథకములు మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం". నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా శ్రీ మనోహర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మాట్లాడుతూ పిల్లలు మన దేశ భవిష్యత్తు. ప్రతి చిన్నారికి ప్రేమ, సంరక్షణ, విద్య మరియు భద్రత లభించాలి. కానీ దురదృష్టవశాత్తు ప్రతి సంవత్సరం అనేక మంది పిల్లలు అపహరణ, మానవ అక్రమ రవాణా, బాల కార్మికత్వం, కుటుంబ సమస్యలు లేదా అవగాహన లోపం వంటి కారణాల వల్ల కనిపించకుండా పోతున్నారు.
ఒక చిన్నారి కనిపించకుండా పోతే ఆ కుటుంబం మొత్తం భయం, బాధ మరియు ఆందోళనకు గురవుతుంది. పిల్లల రక్షణ కేవలం తల్లిదండ్రుల బాధ్యత మాత్రమే కాదు, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత కూడా.
తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎప్పుడూ జాగ్రత్తగా వహించాలి మరియు భద్రతా నియమాలు నేర్పాలి. పాఠశాలలు మరియు సమాజం పిల్లలకు అపరిచితుల పట్ల జాగ్రత్త, అత్యవసర సంప్రదింపు నంబర్లు మరియు సురక్షిత ప్రవర్తన గురించి అవగాహన కల్పించాలి. అనుమానాస్పద ఘటనలు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు లేదా చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలి.సాంకేతిక పరిజ్ఞానం మరియు ప్రజల అవగాహన కనిపించకుండా పోయిన పిల్లలను త్వరగా గుర్తించడంలో ఎంతో సహాయపడుతున్నాయి. ప్రభుత్వం, పోలీసు శాఖలు, స్వచ్ఛంద సంస్థలు మరియు పౌరులు కలిసి పనిచేస్తే ప్రతి చిన్నారి సురక్షితంగా తన ఇంటికి చేరుకోగలడు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది ప్రవీణ్, పారా లీగల్ వాలంటీర్ దశరథ రామిరెడ్డి, ప్రజలు మరియు పిల్లలు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై అప్రమత్తంగా ఉండాలి

**బీఎల్ఏలు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలి**

**ఎంపీ గురుమూర్తిని కలిసిన సత్యవేడు నాయకులకు దిశానిర్దేశం**





తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 25
సత్యవేడు నియోజకవర్గానికి చెందిన పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ తో కలిసి సోమవారం తిరుపతిలోని ఎంపీ కార్యాలయంలో తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా త్వరలో జరగబోయే ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ఎంపీ గురుమూర్తి నాయకులకు దిశానిర్దేశం చర్చించారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతగా తీసుకోవాలని ఆయన సూచించారు. నియోజకవర్గంలోని ప్రతి బూత్ పరిధిలో బీఎల్ఏలు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేస్తూ ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, ఎలాంటి అక్రమ తొలగింపులు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.
ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అనుసరించాల్సిన విధానం, ఫారంల దాఖలు, అభ్యంతరాల స్వీకరణ, పరిశీలన తదితర అంశాలపై ఎంపీ గురుమూర్తి నాయకులకు వివరించారు. ప్రతి బూత్ స్థాయిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను ధృవీకరించాలని, ప్రజలకు ఎస్ఐఆర్‌పై స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు.ప్రత్యేకంగా యువ ఓటర్లు, మహిళలు, వృద్ధుల పేర్లు జాబితాలో సక్రమంగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితా నుంచి తొలగిపోకుండా పార్టీ శ్రేణులు బాధ్యతగా వ్యవహరించాలని ఎంపీ గురుమూర్తి పిలుపునిచ్చారు.

# నాయుడుపేట రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా గాడిలో పెడతా..

**కబ్జాదారులపై చట్టపరమైన కేసులు తప్పవు- తహసీల్దార్ జి. చంద్రశేఖర్ రెడ్డి**

**కలెక్టర్, ఆర్డీవోల సహకారంతో తారుమారైన భూ రికార్డుల సవరణ -- తక్షణమే సమస్యల పరిష్కారం.**

**ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో 'పిజిఆర్ఎస్'.. అర్జీలు ఇస్తే ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు.**

**ఎండ తీవ్రత దృష్ట్యా మరో 15 రోజుల పాటు అత్యవసరమైతేనే ప్రజలు బయటకు రావాలి -- నూతన తహసీల్దార్ ప్రత్యేక సూచన.**



తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 25
నాయుడుపేట మండల పరిధిలో రెవెన్యూ పరిపాలనా వ్యవస్థను పూర్తిగా గాడిలో పెడతామని, ప్రజల భూ సమస్యల త్వరితగతిన పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని నూతన తహసీల్దార్ జి. చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటి ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ డే. కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యలపై దాదాపు 11 అర్జీలు రాగా, వాటిని పరిశీలించిన అనంతరం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో కీలక విషయాలు వెల్లడించారు.

కలెక్టర్, ఆర్డీవో సహకారంతో భూ సమస్యల పరిష్కారం
తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈరోజు గ్రీవెన్స్ డే కి వచ్చిన అర్జీలలో ఒకరి భూమిని మరొకరు ఆక్రమించుకోవడం, ప్రభుత్వ భూముల్లో దారులు లేకుండా కబ్జా చేయడం, బాధితులకు తెలియకుండానే రికార్డుల్లో పట్టాదారు పాస్ పుస్తకాలు వేరే వాళ్ల పేరు మీదకు మార్చడం వంటి తీవ్రమైన రెవెన్యూ సమస్యలు తన దృష్టికి వచ్చాయన్నారు. వీటన్నింటి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. తహసీల్దార్ పరిధిలో ఉన్న సమస్యలను ఇక్కడే పరిష్కరిస్తామని, తన పరిధి దాటిన వివాదాలను రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డిఓ, మరియు జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి బాధితులకు త్వరితగతిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

పిజిఆర్ఎస్ లో నమోదు చేయండి -- ఆఫీసుల చుట్టూ తిరగొద్దు:
ప్రతి సోమవారం తహసీల్దార్ ఆఫీసులోనే అన్ని శాఖల అధికారులతో కూడిన పిజిఆర్ఎస్ (స్పందన) గ్రీవెన్స్ కార్యక్రమం జరుగుతుందని ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యాలయానికి వచ్చే ప్రతి అర్జీని ఆన్లైన్‌లో నమోదు చేసి, తక్షణమే రసీదు నంబర్ ఇస్తామని, ఎన్ని రోజుల్లో సమస్య పరిష్కారం అవుతుందో కూడా ముందే చెప్తామన్నారు. కాబట్టి సామాన్య ప్రజలు ఏ ఆఫీసుల చుట్టూ, దళారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, సమస్య పరిష్కారమయ్యే వరకు పూర్తి బాధ్యత తమదేనని భరోసా ఇచ్చారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే జైలుకే
నాయుడుపేట మండలంలో ప్రభుత్వ భూముల పరిరక్షణే తహసీల్దార్‌గా తన మొదటి ప్రాధాన్యత అని చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను, చెరువు పోరంబోకు స్థలాలను ఆక్రమిస్తే ఎంతటి వారైనా సహించేది లేదని, ల్యాండ్ గ్రావింగ్ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు పోలీస్ స్టేషన్లలో క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని తీవ్రంగా హెచ్చరించారు.
అలాగే వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం వేసవి తీవ్రత ఎక్కువగా ఉందని, మరో 10 నుండి 15 రోజుల పాటు ఎండలు ముదిరే అవకాశం ఉన్నందున ప్రజలు ఉదయం 10:30 గంటల తర్వాత అత్యవసరమైతేనే తప్ప బయటకు రావద్దని సూచించారు ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు ఇళ్లలోనే ఉంటూ తగిన జాగ్రత్తలు పాటించాలని నూతన తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ప్రజలను కోరారు.

# కడూరు సొసైటీ ఛైర్మన్ ఆధ్వర్యంలో యూరియా పంపిణీ



తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 25 వరదయ్య పాలెం మండలం పంటలు పండించి భారతదేశానికి వెన్నెముఖగా నిలిచే రైతన్నలకు అండగా నిలుస్తూ సబ్సిడీ అందించే మంచి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సారథ్యశీలో వరదయ్య పాలెం రైతు అన్నలకు యూరియా అందిస్తున్న కడూరు సొసైటీ చైర్మన్ ఆణిముత్యం. నంద కిషోర్ రెడ్డి, వ్యవసాయ అధికారిణి గౌరీ, సొసైటీ డైరెక్టర్లు రవి రెడ్డి, రమేష్ చేతుల మీదుగాసుమారు 450 బస్తాలు పంపిణీ చేయడం అంతే కాకుండ రైతులకు సకాలంలో వ్యవసాయానికి కావలసిన ఋణ సహాయం కూడా సొసైటీ అందిస్తుంది కనుక రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ నంద కిషోర్ రెడ్డి తెలిపారు .

# ఇసుక మాఫియాకు అడ్డుకట్ట ఎక్కడ..?

**హైవేపై నంబర్ ప్లేట్లు లేని ట్రాక్టర్ల హల్‌చల్**





సూళ్లూరుపేట మే 25 (మనసులో మాట) సూళ్లూరు పేట ప్రాంతంలోని నేషనల్ హైవేపై ఇసుక అక్రమ రవాణా రోజురోజుకూ పెరుగుతోంది. అధిక లోడుతో ట్రాక్టర్లు నిర్భయంగా రోడ్లపై సంచరిస్తున్నా అధికారుల తనిఖీలు కనిపించడం లేదని ప్రజలు మండి పడుతున్నారు.
చాలా వాహనాలు నంబర్ ప్లేట్లు లేకుండానే తిరుగుతుండటం అనుమానాలకు తావిస్తోంది.హైవేపై ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్నప్పటికీ సంబంధిత శాఖలు స్పందించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అక్రమ రవాణా వెనుక ఎవరి ఆశీస్సులు ఉన్నాయో చెప్పాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ప్రమాదాలు జరిగిన తర్వాత కాకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపాలని డిమాండ్ వ్యక్తమవుతోంది.

# విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి రంగం సిద్ధం

**జూన్ 9న పట్టాల ప్రదానం**

వెంకటాచలం (మనసులో మాట) మే 25: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకమైన స్నాతకోత్సవ కార్యక్రమాలకు సిద్ధమైందని పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఆర్ మధుమతి ఒక ఆటలో తెలియజేశారు. విశ్వవిద్యాలయ 10వ, 11వ ,12వ స్నాతకోత్సవాలను కలిపి, ఒకే వేదికపై జూన్ 9, 2026న కనుపర్తిపాడు విలేజ్ గొలగమూడి రోడ్డు నందుగల వి పి ఆర్ కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు.
ఈ వేడుకలో భాగంగా గత విద్యా సంవత్సరాల్లో వివిధ కోర్సులను పూర్తి చేసుకున్న విద్యార్థులకు డిగ్రీ పట్టాలను ప్రదానం చేయనున్నారు.స్నాతకోత్సవానికి హాజరయ్యే విధానం, దుస్తుల నియమావళి (గౌన్ ధారణ), అలాగే అర్హులైన విద్యార్థుల పూర్తి వివరాలను త్వరలో పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించనున్నట్లు విశ్వవిద్యాలయ అధికారులు తెలిపారు.విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు పూర్వ విద్యార్థులు మరిన్ని వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.?? అధికారిక వెబ్‌సైట్: జంబ.ఖష.అఅ విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఈ స్నాతకోత్సవం మరుపురాని వేడుక కానుందని, నిర్ణీత తేదీలోపు అవసరమైన ప్రక్రియలను పూర్తి చేసుకోవాలని ఆమె సూచించారు.

## రాష్ట్ర దీజ సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్ గా చెందేటి సుజాత గారు నియామకం


జాతీయ బి.సి. సంక్షేమ సంఘం
(Regd. No. 2187/92)
National Backward Classes Welfare Association
Office Address: # SRT - 43, vidyanagar, Hyderabad-500044, Telangana, India.
Phone: 040-27641710

President
R. KRISHNAIAH, M.A., LLM., M.Phil
Member of Parliament
(RajyaSabha)

Date:25.05.2026

APPOINTMENTORDER

National B.C Welfare Association has appointed **Ch Sujatha** as a **Vice President to Andhra Pradesh State, BC Women's Association** with immediate effect.

(R.Krishnaiah)
President
NationalB.C.WelfareAssociation

Adress:
C H Sujatha
W/o Prabhakar
Rajakula colony
Door No 7-2-203/1
Naidupeta
Tirupati District.
8555013957.



తిరుపతి (ప్రతినిధి మనసులో మాట) మే 25 దీజ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి/ా. షణ్ముగం ఆధ్వర్యంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు =. కృష్ణయ్య గారి చేతులు మీదగా హైదరాబాద్ లోని వారి కార్యాలయం నందు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా చెందేటి సుజాతను నియమించి, వారికీ నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చెందేటి సుజాత గారు మాట్లాడుతూ దీజ సంక్షేమం కోసం, వారి హక్కులు కోసం పోరాటం చేస్తూ.., దీజ లు యొక్క అభ్యుదయానికి నిరంతరం పోరాటం చేస్తానని చెప్పారు.
వారితో పాటు బడికాల శ్రీనివాసులు, జంబూగోళం రేవతి, ఎ. సుజాత,ప్రమీలమ్మ పాల్గొనడం జరిగింది.

## వర్చువల్ మహానాడును విజయవంతం చేద్దాం

**- చమర్తి జగన్ మోహన్ రాజు**





రాజంపేట (మనసులో మాట ప్రతినిధి) మే 25: ఈనెల 27/28 రెండు రోజుల పాటు ప్రతిష్టా త్మకంగా నిర్వహిం చనున్న వర్చు వల్ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియో జకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పిలుపునిచ్చారు. సోమవా రం నాడు స్థానిక నియో జకవర్గ పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ పరిశీలకులు భీమినేని చిట్టిబాబు గారితో కలిసి పార్టీ నాయకులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.వర్చువల్ మహానాడు కార్యక్రమ నిర్వహణపై నాయకులకు చమర్తి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్లు/ మార్కెట్ కమిటీ చైర్మన్లు/సొసైటీ చైర్మన్లు /మండల అధ్యక్షులు /క్లస్టర్ ఇంచార్జ్ లు ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తూ జూనియర్ లైన్ మాన్ ప్రమాదవశాత్తు మృతి



తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 25
కాంబాకం గ్రామంలో రాత్రి సమయంలో కరెంట్ నిలిచిపో వడంతో మరమ్మత్తుల కో సం... వరదయ్యపాలెం చెరు వు వద్ద వున్న జంపర్ లైన్ అమర్చడానికి వెళ్లిన జూని యర్ లైన్ మెన్-గా రాజశేఖర్ విధి నిర్వహణలో ఉండగానే ప్రమాదానికి గురై మృతి చెందినట్టు సమాచా రం.
రాజశేఖర్‌కు ఇటీవలే వివా హం కాగా, మూడు నెలల పసిబిడ్డ ఉన్నట్లు సమాచారం. ఈ విషాద ఘటన కుటుంబ సభ్యులను, గ్రామ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది.ప్రజలకు విద్యుత్ సేవలు అందించే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన రాజశేఖర్ సేవలను ఎప్పటికీ మరువలేము తోటి ఉద్యోగులు తెలిపారు తెలిపారు.

## అపస్మారక స్థితిలో కనిపించిన వ్యక్తి.. ఆసుపత్రికి తరలించేలోపే మృతి



సూళ్లూరుపేట మే 25(మనసులో మాట)
సూళ్లూరుపేట రైల్వే స్టేషన్‌లో గుర్తుతెలియని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ప్లాట్‌ఫాం నెం.01 వద్ద అపస్మారక స్థితిలో పడి ఉన్న వ్యక్తిని గమనించిన రైల్వే భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.
సూళ్లూరుపేట జీఆర్పీఎస్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం మధ్యాహ్నం 2.50 గంటల సమయంలో సూళ్లూరుపేట రైల్వే స్టేషన్‌లోని పీఎఫ్ నెం.01 వద్ద, కేఎం నెం.81/2-4 పోస్టుల సమీపంలో ఉన్న ఆరోగ్య కేంద్రం దగ్గర సుమారు 54 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో కనిపించాడు. ఆ సమయంలో డ్యూటీలో ఉన్న ఆర్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ రమేష్ కుమార్ పరిస్థితిని గమనించి వెంటనే సహాయక చర్యలు ప్రారంభించారు.
తక్షణమే 108 అంబులెన్స్ ( ఏపీ39 యూపీ7650) ద్వారా బాధితుడిని సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ విధుల్లో ఉన్న వైద్య అధికారి డా. సి.హెచ్. రమేష్ పరీక్షించి అప్పటికే వ్యక్తి మృతి చెందినట్లు ప్రకటించారు.
వైద్యుల సూచనల మేరకు మృతదేహాన్ని మార్చురీకి తరలించి, తదుపరి చర్యల కోసం ఎస్ పి ఈ/ ఆర్ పి ఓపికు సమాచారం అందించారు.
అనంతరం ఈ మరణ సమాచారాన్ని స్వీకరించిన గూడూరు జీఆర్పీఎస్‌కు చెందిన ఆర్పీహెచ్‌సీ-104 కె. సుదర్శనరావు, గూడూరు ఆర్‌పీఎస్ క్రైమ్ నెం.82/2026, సెక్షన్ 194 బీఎన్ఎస్ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.
మృతుడి పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదని, అతని గుర్తింపునకు సంబంధించి పోలీసులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనతో సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ పరిసరాల్లో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేదని జిల్లా ఎస్పీ స్పష్టం.

**సమస్యలపై తక్షణ స్పందన**
**సుమారు 85 మంది**
**ఫిర్యాదుదారుల వినతుల పరిశీలన.**

**త్వరిత పరిష్కారానికి సంబంధిత**
**అధికారులకు స్పష్టమైన ఆదేశాలు.**






తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 25 తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో పి.జి.ఆర్.ఎస్ (్రాబఎశ్రీఅఎ +తీఅవఋఅఎవ =వఎతీవంఋశ్రీ ాఎర్వఎ) కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫిర్యాదు దారుల నుండి వినతులను స్వీకరిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బారాయుడు స్వయంగా ఫిర్యాదుదారుల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును ఓర్పుతో విని, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కార మార్గాలను వివరించి, వారికి ధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో సుమారు 85 మంది ఫిర్యాదుదారులు వివిధ అంశాలకు సంబంధించిన వినతులను సమర్పించారు. అందిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారు లకు వెంటనే పంపించి, వాటిని ప్రాధాన్యత ఆధారంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరిం చాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు సత్వర న్యాయం అందించడమే పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు బాధ్యతాయుతంగా, పారదర్శకంగా వ్యవహరిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆధనపు ఎస్పీలు శ్రీ రావి మనోహరచారి (శాంతి భద్రతలు)శ్రీ శ్రీనివాలుసులు ( క్రైమ్స్ )పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

## షిరిడి సాయి బాబా ఆలయానికి విరాళం.. అధ్యక్షులు సూర్యప్రకాష్.

ధర్మవరం మే 25 (మనసులో మాట) పట్టణంలోని పుట్టపర్తి రోడ్, సాయి నగర్ వద్ద గల షిరిడి సాయిబాబా ఆలయమునకు భూకన్ దాస్ రానా సూరత్ కుటుంబం వారు దేవాలయమును సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఆలయ విశిష్టతను, ఆలయ నిర్మాణ వివరాలను, అక్కడ చేపడుతున్న సేవా కార్యక్రమాలను వారికి వివరించారు. ఆలయ నిర్మాణము, బాబా దేవుని పాలరాతి విగ్రహం, శివుని దేవాలయం, ఆంజనేయ స్వామి దేవాలయం, కళ్యాణ మండపం లాంటివి కూడా వారు సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేశారు. తదుపరి నిత్య అన్నదాన కార్యక్రమాన్ని కూడా వారు చూసి ఎంతో సంతృప్తిని వ్యక్తం చేస్తూ, ఆలయ కమిటీని అభినందించారు. తదుపరి భూకన్ దాస్ రానా సూరత్ కుటుంబానికి చెందిన భార్యాభర్తలు తమ వంతుగా 25 వేల రూపాయల నగదును విరాళంగా అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు సూర్యప్రకాష్ ఉపాధ్యక్షులు రాంప్రసాద్ కార్యదర్శి కృష్ణమూర్తి ఉప కార్యదర్శి రామాంజనేయులు కోశాధికారి శ్రీనివాసరావులు దాతలను ఘనంగా సన్మానిస్తూ వారి పేరిటన ప్రత్యేక పూజలను నిర్వహించారు.



# సోత్రీయ భూములు అమ్మకాన్ని ఆపండి

## సిపిఐ ఆధ్వర్యంలో గిరిజనులు తాసిల్దార్ ఆఫీస్ ముట్టడి





తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 25సత్యవేడు నియోజకవర్గం వరద య్యపాలెం మండలంలోని పాదిరి కుప్పం రెవెన్యూ లోని సౌత్రియం భూములను రెవెన్యూ అధికారుల అండదండలతో భూములు అమ్ముతున్నారని అమ్మకాలు ఆపాలని ఈరోజు వరదయ్యపాలెం తాసిల్దార్ ఆఫీస్ ను గిరిజనులు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ముట్టడించడం జరిగిందని ఈ సందర్భంగా సిపిఐ సత్తి వేడు నియోజకవర్గ కార్యదర్శిఏ.చిన్ని రాజు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా గిరిజనులు తమ కాయ కష్టంతో తీర్చుకొని సాగు చేసుకుంటున్న భూములను రెవెన్యూ అధికారులు ఉద్దేశపూర్వకంగా గిరిజనులను నానా ఇబ్బందులు పాలు చేసి పోలీస్ స్టేషన్లో తప్పులు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేసి ఆ భూములను పథకం ప్రకారం వీఆర్వోగా పనిచేస్తున్న చలపతి గతంలో పనిచేసిన విఆర్వోలు స్థానిక ఇతరులకు రాజకీయ పలుకుబడి కలిగిన వారికి ధనవంతులకు గిరిజనుల భూములు అమ్మకానికి శోధక శక్తిగా నిలిచి లక్షలాది రూపాయలు సంపాదించారని. చిన్ని రాజ్ గిరిజనులు ఆరోపించారు. ఇప్పుడున్న తాసిల్దార్ సుధీర్ రెడ్డిని అనేకసార్లు ధర్నా ఆందోళన పోరాట కార్యక్రమాలు చేసిన తరువాతట్రెంచ్ కొట్టడం జరిగిందని ఆ ట్రెంచ్ ను కొంతమంది రెవెన్యూ అధికారులను లోపర్చుకొని లక్షలాది రూపాయలు చేతులు మారి ఆ ట్రెంచ్ను జెసిబి లతో పూర్తి చేస్తుంటే ఈ విషయాన్ని గిరిజనులు తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్తే మీకేం పని పాట లేదా మాకు చాలా పనులు ఉన్నాయి వీకేఆర్వై కాలనీ ఒకటే కాదు అన్ని గిరిజనులను బెదిరించడం జరుగుతున్నది ఇంత దుర్మార్గంగా వ్యవహరించే తాసిల్దార్లను మేము చూడలేదని గిరిజనులు తీవ్రమైన ఆవేదన చెంది ఆఫీస్ వద్ద ఈరోజు టెంట్ వేసుకుని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయడం జరిగింది . మధ్యాహ్నం సమయంలో కూడా ఆఫీస్ వద్ద భోజనాలు చేసి మాకు న్యాయం చేసే వరకు మేము ఇక్కడి నుంచి కదలమని అక్కడే కూర్చోవడం జరిగింది .

అయితే తాసిల్దార్ విఆర్ఓ ఏమాత్రం గిరిజనులు వారి తరఫున వచ్చిన సిపిఐ పార్టీ నాయకులు చెప్పిన మాటలు పట శివుని పడుతూ మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అని బాధ్యతగా వ్యవహరించకుండా నిర్లక్ష్యంగా మాట్లాడడం చాలా దుర్మార్గమని ప్రజలు ఇస్తున్న పన్నులతో జీతం తీసుకునే అధికారులు ప్రజల కు జవాబుదారీగా వ్యవహరి ంచాలని పారదర్శ కంగా ఉండాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు

వరదయ్యపాలెం మండల తహసిల్దార్ ఆఫీసులో జరుగుతున్న అవినీతిపై ఉన్నత అధికారులు ఆరా తీయాలని అక్రమాలను అరికట్టి సౌత్రియం భూములను కాపాడాలని మేము సాగు చేసుకుంటున్న భూములు మాకే ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా గిరిజనులు డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చంద్ర. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ట్రెజరర్ ధనుంజయ శెట్టి మండల నాయకులు ధనుంజయ నాయుడు గిరిజన నాయకులు చెల్లమ్మ వెంకటేశయ్య మారయ్య ఆజమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ బస్సు పునరుద్ధరించాలి....సిపిఎం



బాలాయపల్లి (మనుసులో మాట) :-మండల ంలోని పల్లిపాడు గ్రామంకు వస్తు గూడూరు డిపో అర్టీసి పునరుద్ధరించాలని సిపిఎం పల్లిపాడు కమిటీ ఆద్వర్యంలో సోమవారం మన్నూరు సచివాలయంలో అర్జీ అందజేశారు. ఈసందర్బంగా సీపీఎం వెంకటగిరి నియోజక వర్గ కన్వీనర్ వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ పల్లిపాడు గ్రామానికి గతంలో గూడూరు డిపో నుండి ఆర్టీసీ బస్సు సక్రమంగా నడుస్తుండేదని, రోడ్డు మరమ్మతుల కారణంగా గత రెండు నెలలుగా బస్సు సేవ నిలిపివేశారని తెలిపారు. ప్రస్తుతం రోడ్డు మరమ్మతులు పూర్తయి రాకపోకలకు అనుకూలంగా ఉన్నప్పటికీ, బస్సు పల్లిపాడు గ్రామానికి రాకుండా మన్నూరు వరకు మాత్రమే నడపడం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ప్రత్యేకించి విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, వృద్ధులు, మహిళలు, అత్యవసర వైద్య అవసరాల కోసం ప్రయాణించే ప్రజలు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని గూడూరు డిపో అధికారులు వెంటనే స్పందించి పల్లిపాడు గ్రామానికి ఆర్టీసీ బస్సు సేవను పునరుద్ధరిం చాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు పల్లిపాడు గ్రామ సీపీఎం కమిటీ తరఫున మన్నూరు సచివాలయంలో అర్జీ అందజేసినట్లు ఆయన తెలిపారు. గ్రామ ప్రజల ఇబ్బందులను గుర్తించి అధికారులు తక్షణ చర్యలు తీసుకో కపోతే ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఎపిఎస్అర్టీసి గ్రామీణ రవాణా సేవలు ప్రజల ప్రయాణ అవసరాలకు ముఖ్యమైనవిగా పరిగణించబడు తున్నాయి. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రఫీ, శెషయ్యా, శాంత కుమార్, పెద్ద అంకయ్యా, వెంకటరమణయ్యా, అంకయ్యా, సుబ్బులయ్యా తదితరులు పాల్గొనడం జరిగింది.

# మహానాడు విజయవంతానికి శ్రీకాళహస్తి టీడీపీ శ్రేణుల సమాయత్తం





శ్రీకాళహస్తి మే 25 (మనసులో మాట) : తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు కార్యక్రమం ఈ నెల 27, 28 తేదీల్లో జరగనున్న నేపథ్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ శ్రేణులు సమాయత్తమవుతున్నాయి. మహానాడును విజయవంతం చేయడంపై సోమవారం నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జులు, మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ ముఖ్య కార్యకర్తలతో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రత్యేక అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో క్లస్టర్ల వారీగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, కార్యకర్తల బాధ్యతలు, మహానాడుకు భారీ స్థాయిలో ప్రజల సమీకరణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.

రాబోయే మహానాడును విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని నాయకులు సూచించారు. ఈ సందర్భంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు , జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ స్ఫూర్తితో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో టీడీపీ బలాన్ని చాటిచెప్పేలా మహానాడును చారిత్రాత్మక విజయవంతం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.

# దేగపూడిలో ఎన్రోల్మెంట్ డ్రైవ్...



వెంకటాచలం (మనసులో మాట) మే 25: పొదలకూరు

పొదలకూరు మండలం దేగపూడి సి ఆర్, దేగపూడి ఎస్సీ, దేగపూడి రాజుపాలెం లలో సోమవారం ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లి, తండ్రులను కలిసి ప్రభుత్వ ప్రభుత్వపాఠశాలల్లో చేర్చవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలోపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్ఎంటి ,ఎస్ఎంసి,చైర్మన్, మండలవిద్యాశాఖఅధికారులు పాల్గొన్నారు.

## నేటి కాలంలో ఇంగ్లీష్ గ్రామర్ విద్యార్థులుకు ఎంతో అవసరం. ఇంచార్జ్

### గ్రంథాలయ అధికారినీ అంజలి సౌభాగ్యవతి



ధర్మవరం మే 25 (మనసులో మాట)నేటి కాలంలో ఇంగ్లీష్ గ్రామర్ విద్యార్థులకు ఎంతో అవసరము అని గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి తెలిపారు. ఈ సందర్భంగా వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా నాడు ముఖ్య అతిథిగా విచ్చేసిన బి. గంగాధర్ ఇంగ్లీష్ గ్రామర్ ఏ విధంగా నేర్చుకోవాలి? ఎలా చదువులో ఉపయోగించుకోవాలన్న మెలకువలను తెలియజేశారు. తదుపరి బుక్ రీడింగ్ ను కూడా వారు చేయించారు. తదుపరి విద్యార్థులకు నీతి కథలు ద్వారా కలుగు ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో 22 మంది విద్యార్థులు, రిసోర్స్ పర్సన్స్ , గ్రంథాలయ సిబ్బంది రాము, శివమ్మ, రమణా నాయక్, గంగాధర్ పాఠకులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ భాగ్యలక్ష్మి.



ధర్మవరం మే 25 (మన సులో మాట) ధర్మవరం మలేరియా సబ్ యూనిట్ పరిధిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ భాగ్యలక్ష్మి తెలిపా రు. ఈ సందర్భంగా వారు కార్యాలయంలో పురుషుల ఆరోగ్య కార్యకర్తల సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు తగిన పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా డెంగ్యూ మలేరియా చికెన్ గునియా తదితర వ్యాధులు రాకుండా వాటి నుంచి ఎలా కాపాడుకోవాలో ప్రజలకు అవగాహన తప్పనిసరిగా కల్పించాలని తెలిపారు. ఈ సమావేశం ధర్మవరం డివిజన్ సబ్ యూనిట్ ఆఫీసర్ జయరాం నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. మీ ఏరియా ప్రాంతాలలో ప్రతిరోజు ఇంటింటికి వెళ్లి లార్వా సర్వే చేసి లార్వా రాకుండా చేయాలని తెలిపారు. తద్వారా సీజనల్ వ్యాధులను రాకుండా చేయాలని తెలిపారు. అలాగే ఎండలు అధికంగా ఉన్నందున వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

# తుంపర్తి కాలనీ

## మున్సిపాలిటీలోకి విలీనం చేయండి.

ప్రజా సంఘాల నాయకులు మంజుల నరేంద్ర, షాకే వినయ్ కుమార్.




ధర్మవరం మే 25 (మనసులో మాట) పట్టణములోని దుప్పర్తి కాలనీ లో మున్సిపాలిటీ లోకి విలీనం చేయాలని కోరుతూ పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం వద్ద మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ప్రజా సంఘాల నాయకులు మంజుల నరేంద్ర షాకే వినయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో 40 వార్డులుగా ఉన్నటువంటి వాటిని 48 గా పెంచుతూ డి లిమిటేషన్ చేస్తున్నటువంటి తరుణంలో తుంపర్తి కాలనీ మున్సిపాలిటీ లోకి కలపాలని మున్సిపల్ కమిషనర్ గ కూడా విన్నవించడం జరిగింది అని తెలిపారు. అయితే ఇప్పటికీ కూడా సమస్య పరిష్కారం కాకపోవడంతో పట్టణంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద తుంపర్తి కాలనీ వాసులు , ప్రజాసంఘాల నాయకులు ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరిగింది అని తెలిపారు. తుంపర్తి కాలనీ వాసులు వారు మాట్లాడుతూ ధర్మవరం పట్టణానికి ఆరు కిలోమీటర్ల దూరంలో మున్సిపాలిటీ పరిధిలోకి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి తుంపర్తి కాలనీ మున్సిపాలిటీలోనికి విలీనం చేయాలని ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని తెలిపారు. గత ప్రభుత్వంలో పేద బడుగు బలహీన వర్గాలు చెందినటువంటి నిరుపేదలకు దాదాపుగా 6600 ఇండ్ల స్థలాలను కేటాయించడం జరిగింది అని, ఇందులో ఇప్పటికే దాదాపుగా 1500 కుటుంబాలు కాలనీలో జీవనం సాగిస్తూ ఉన్నారు అని తెలిపారు. 3000 గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయి అని, ఇంత పెద్ద కాలనీవాసులను పంచాయతీలోకి నెట్టడాన్ని తుంపర్తి కాలనీ వాసులుగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఈ యొక్క కాలనీ మున్సిపాలిటీ పరిధిలోకి కలిపి,కాలనీలో ఉన్నటువంటి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి అని కోరుతూ ఏవో ఖతిజున్ కుబ్రా కు వినతిపత్రాన్ని అందజేశారు. ఇప్పటికైనా స్థానికంగా ఉన్నటువంటి అధికారులు వెంటనే స్పందించి కాలనీవాసుల యొక్క సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ధర్మవరం పట్టణంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుంపర్తి కాలనీ వాసులు, పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి : - జమత్ ఏ ముసల్మాన్




తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 25

గోవును జాతీయ జంతువుగా ప్రకటించి, ఈ మేరకు పార్లమెంట్లో చట్టాన్ని చేసి అమలు చేయాలని జమత్ ఏ ముసల్మాన్ సంఘం ప్రధాన కార్యదర్శి రఫీ మహమ్మద్ డిమాండ్ చేశారు. ఆ సంఘం వజ్రంలో సోమవారం జిల్లా కలెక్టర్కు వెళితే పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్రతల పరిరక్షణ కోసం, గోవు పై జరిగే హింసను అరికట్టేందుకు, గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలన్నారు. గోవును రక్షించాలని గోవర్ధన నిషేధించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు సంసాద్ సయ్యద్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కే వీ బీ పురం మండలం లో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పర్యటన








తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 25 కె.వి.బి.పురం మండలంలో జరిగిన బడి పిలుస్తోంది మరియు మండలంలో పదవతరగతి పరీక్షలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం జరిగింది . ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శ్రీ కోనేటి ఆదిమూలం మరియు జిల్లా విద్యాశాఖ అధికారి కేవీ ఎన్ కుమార్ సోమవారం అనగా ఈ రోజు ఉదయం 8.00 గంటలకు కేవీబీ పురం మండలంలోని మండల విద్యాశాఖ కార్యాలయం ఆవరణంలో మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీపతి మరియు రవికుమార్ వారి బృందం ఆదర్యంలో జరిగిన మండలంలో పదవతరగతి పరీక్షలో మండల స్థాయిలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్యవేడు శాసన సభ్యులు గౌరవనీయులు శ్రీ కోనేటి ఆదిమూలం గారు మరియు జిల్లా విద్యాశాఖాధికారి కేవీ ఎన్ కుమార్ గారు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో మొదటి , రెండవ మరియు మూడవ స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు శాసన సభ్యులు శ్రీ కోనేటి ఆదిమూలం గారు ఒక్కొరకి 5000 చొప్పున బహుమతులిచ్చి షీల్డ్ మరియు శాలువాతో సత్కరించారు అభినందించారు అలాగే ప్రతి హై స్కూల్లో మొదటి మరియు రెండవ స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి షీల్డ్ మరియు శాలువాతో సత్కరించి అభినందించారు తదనంతరం విద్యాశాఖ అధికారులతో కలిసి బడి పిలుస్తోంది ప్రచార రథాన్ని జండా ఊపి ప్రారంభించి ర్యాలీగా సాయిబాబా గుడి వరకు వెళ్లి అక్కడ మానవహారం నిర్వహించి బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. తదనంతరం పేరిందేశం గ్రామంలో మరణించిన టీడీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మాలతి, విద్యాశాఖ అధికారులు, వివిధ పాఠశాలల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఎన్డీయే కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పట్టణంలో 5 వ వార్డు సచివాలయంలో చోరీ.. లాప్టాప్ దొంగతనం, పలు ఫైల్స్ దగ్ధం..

ఈ చోరీ కేసును అతి త్వరలో చేదిస్తాం అడిషనల్ ఎస్పీ అంకిత సురానా.






ధర్మవరం మే 25 (మనసులో మాట) పట్టణంలోని శివానగర్లో గల 5వ వార్డు సచివాలయంలో సోమవారం తెల్లవారుజామున రెండు గంటల నుండి నాలుగు గంటల లోపల దొంగలు తలుపులను పగలగొట్టి సచివాలయం లోకి వెళ్లి లాప్టాప్ ను దొంగతనం చేశారు. అదేవిధంగా ముఖ్యమైనటువంటి ఫైల్స్ ని కూడా దగ్ధం చేశారు. స్థానికులు గమనించి వార్డ్ అడ్మిన్ కార్యదర్శి సాయినాథ్ రెడ్డి సమాచారాన్ని మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య కు, వన్ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న వన్టౌన్ పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ సిఐ రెడ్డప్ప, ఎస్సై ఉమా తోపాటు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు చేరుకున్నారు. ఘటన స్థలమునకు వెళ్లి పరిశీలి ంచారు. తదుపరి ఈ చోరీ విషయాన్ని తెలుసు కున్న అడిషనల్ ఎస్పీ అంకిత సురాణాతోపాటు ఇంచార్జ్ డిఎస్పి నర్సింగప్ప హుటా హుటిన సచివాలయనకు చేరుకున్నారు. ఆ ప్రాంతాన్ని క్షుణ్ణంగా అడిషనల్ ఎస్పీ పరిశీలించారు. తదుపరి వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ దొంగతనం సోమవారం తెల్లవారుజామున రెండు నుండి నాలుగు గంటల లోపల ఒకే ఒక వ్యక్తి దొంగతనానికి పాల్పడినట్లు వారు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు.

ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని, ఈ విషయాన్ని ఎస్పీకు జిల్లా కలెక్టర్కు తెలియజేస్తామని వారు తెలిపారు. ఆధార్ ఎంట్రీ కొరకు సచివాలయంలో ఉండిన ల్యాప్టాప్ ను దొంగతనం చేయడం జరిగిందని మరోసారి గుర్తు చేస్తూ, ఇటువంటి విలువైనవి సంబంధిత అధికారుల వద్ద ఉండాలని వారు గుర్తు చేశారు. ఫైల్స్ దగ్ధం కావడంలో ఏదైనా కారణాలు ఉన్నాయా? తెలిసిన వాళ్ళు చేశారా? అన్న కోణంలో తాము విచారణ చేపడతామని, అతి త్వరలో ఈ చోరీ కేసును చేదిస్తామని వారు తెలిపారు. తదుపరి మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ సచివాలయంలో జరిగిన నష్టము కాలిపోయిన రికార్డులు భద్రతా లోపాలపై అధికారులను అడిగి తెలుసుకున్నామని తెలిపారు. పోలీస్ అధికారులతో ఈ సంఘటనపై సమగ్ర దర్యాప్తు చేపిస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావతం కాకుండా సచివాలయాల వద్ద భద్రతను మరింత కట్టు తిట్టం చేస్తామని తెలిపారు. ముఖ్యమైన రికార్డుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ కౌన్సిలర్ పామిశెట్టి శివశంకర్, తులసీదాస్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డి చొరవతో గ్రామాలకు వెలుగులు పంచనున్న సోలార్ దీపాలు..



వెంకటాచలం/ పొదలకూరు (మనసులో మాట) మే 25 గ్రామీణ ప్రాంతాల్లో చీకట్లను తరిమికొట్టేందుకు సర్వేపల్లి నియోజకవర్గం లోని ఎస్ఈఐఎల్ కంపెనీ ముందుకొచ్చింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా
ఈ కంపెనీ గ్రామాల్లో సోలార్ విద్యుత్ లైట్లను ఏర్పాటు చేస్తున్నాయి. పొదలకూరు మండలానికి 250 సోలార్ లైట్లు, స్తంభాలు వీరు అందజేశారు. సోమవారం పట్టణంలో సోలార్ లైట్లు స్తంభాలను కే.ఆర్.ఆర్ కాలనీ ప్రధాన రహదారి ప్రక్కన ప్రారంభించారు. పీఏసీఎస్ ఛైర్మన్ తలచీరు.మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షుడు బొద్దలూరు మల్లిఖార్జున్ నాయుడు, నాయకులు గంటా.మల్లికార్జున్ యాదవ్,పెంచల నాయుడు పూజ చేసి సోలార్ స్థంబాలను నాటించారు.వీటిని పొదలకూరు ప్రధాన రహదారికి ఇరువైపులా, ప్రధాన కూడళ్ళ వద్ద అమర్చనున్నారు దీంతో రాత్రివేళల్లో గ్రామాలు వెలుగులతో కళకళలాడుతున్నాయి.ముఖ్యంగా వీధులు, పాఠశాలలు, దేవాలయాల వద్ద ఈ లైట్లు ఏర్పాటు చేయడంతో ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతోంది. మహిళలు, విద్యార్థులు రాత్రివేళల్లో సురక్షితంగా సంచరించే అవకాశం ఏర్పడింది.సోలార్ ప్యానెల్‌ల ద్వారా సూర్యకాంతిని విద్యుత్‌గా మారుస్తూ పనిచేసే ఈ లైట్లు పర్యావరణానికి హానికరం కాకపోవడం విశేషం. విద్యుత్ ఖర్చు లేకుండా నిరంతరం వెలుతురు అందించడం మరో ప్రత్యేకతగా నిలుస్తోంది.

## థర్మల్ విద్యుత్ కేంద్రం వద్ద కార్మికుల ధర్నా



వెంకటాచలం/ ముత్తుకూరు (మనసులో మాట) మే 25:
నేలటూరు వద్ద ఉన్న ప్రైవేట్ థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు వద్ద వారం రోజుల నుండి కార్మికులు వేతనాలు పెంచాలంటూ విధులు బహిష్కరించి ప్రాజెక్టు ఎదుట ధర్నా నిర్వహిస్తున్నారు. ప్రాజెక్టులో ఏళ్ల తరబడి పనిచేస్తున్న తొమ్మిది వేల రూపాయలు జీతం ఇవ్వడం జరుగుతుందని దీనిని 15 వేల రూపాయలకు పెంచాలంటూ కార్మికులు ఆందోళన చేస్తున్నారు. అలాగే ప్రతి నెల ప్రాజెక్టు యాజమాన్యం తమ అకౌంట్లోనే నేరుగా జీతాలు వేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు. వీరికి ప్రతిపక్ష పార్టీల మద్దతు ఉండడంతో కార్మికులు ఆందోళన కొనసాగిస్తున్నారు. అలాగే ప్రాజెక్టు యాజమాన్యం కూడా కార్మికులతో నేటి వరకు చర్చలు జరపలేదు.

## అన్నదాన కార్యక్రమం



వెంకటాచలం/ ముత్తుకూరు (మనసులో మాట) మే 25:
మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో హనుమ జయం సందర్భంగా 11 రోజులపాటు ఉత్సవాలు నిర్వహించిన అనంతరం చివరి రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. 11 రోజులు పాటు ప్రతిరోజు స్వామి వారికి ప్రత్యేక పూజలు సాంస్కృతిక కార్యక్రమాలు వంటివి నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామోత్సవం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు ఈదురు రామ్మోహన్ రెడ్డి, కాగుటూరు రవీందర్ రెడ్డి, చౌక చర్ల భాస్కర్ రెడ్డి, బట్టల షాపుల యజమానులు హనుమంతరావు, శ్రీనివాసులు, శంకర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## బక్రీద్ పండుగ భక్తిశ్రద్ధతో నిర్వహించుకోవాలి



పలమనేరు మే 25( మనసులో మాట ): చిత్తూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పలమనేరు డి.ఎస్.పి డేగల ప్రభాకర్ పర్యవేక్షణలో పలమనేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి అధ్యక్షతన పిఎస్ కమిటీ పెద్దలతో పలమనేరు పోలీస్ స్టేషన్ నందు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అర్బన్ సీఐ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.... బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండుగను చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు ముస్లిం పెద్దలు, హిందూ పెద్దలు, బిజెపి పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతకు గిరిజన కుటుంబానికి చెందిన ఒకరు మృతి



ఇందుకూరుపేట, మే-25,(మనసులో మాట):ఇందుకూరుపేట మండలంలో గంగపట్నం గ్రామంలో సోమవారం విషాద ఘటన చోటుచేసుకుంది. మైపాడు ఎస్టీ కాలనీకి చెందిన వెలుగు సంజీవయ్య అనే వ్యక్తి ఎండ త్రివ్రతకు మృతి చెందాడు.
?స్థానికులు తెలిపిన వివరాల మేరకు గంగపట్నం గ్రామంలోని హరిజనవాడ సమీపంలో సంజీవయ్య విగతజీవిగా పడి ఉండటాన్ని గమనించిన స్థానిక ప్రజలు వెంటనే పోలీసులకు మరియు ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడు మైపాడు ఎస్టీ కాలనీకి చెందిన వెలుగు సంజీవయ్యగా గుర్తించడంతో ఆయన కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు

## గోవధను అరికట్టండి



వెంకటాచలం/ ముత్తుకూరు (మనసులో మాట) మే 25:
జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బక్రీదు పండుగ సందర్భంగా ఎలాంటి గోవధ జరగకుండా చర్యలు చేపట్టాలని తాసిల్దార్ స్వప్న తన కార్యాలయంలో సమావేశం నిర్వహించింది. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ చట్టరీత్యా నేరమని, ఈ విషయంపై ప్రజల్లో మరింత అవగాహన పెరగాల్సి ఉందన్నారు. బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులు గోవులను వధించి మాంసాన్ని పేదలకు పంపిణీ చేయడం కొన్నిచోట్ల ఉందని, కావున బక్రీద్ పండుగ నాడు ఎలాంటి గోవులను వధించడం లేకుండా చేయాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఆమె తెలిపారు. ఈ మేరకు ఎంపీడీవో నాగమణి , ఎస్ ఐ కొండారెడ్డి, వల్లూరు బస్సు వైద్యులు వానికి శంకర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అలాగే ఎలాంటి శాంతి భద్రతల సమస్య కూడా తలెత్తుకోకుండా చూసుకోవాలని ఆమె ఎస్సైని కోరారు

## తిరుపతిలోని ఆర్డిడి కార్యాలయమును సత్యసాయి జిల్లాకు మార్చండి..

### ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం.



ధర్మవరం మే 25 (మనసులో మాట)
తిరుపతిలోని ఆర్డిడి కార్యాలయమును శ్రీ సత్యసాయి జిల్లాకు మార్చాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి తెలిపారు. ఈ సందర్భంగా పుట్టపర్తి లోని కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్కు వినతి పత్రాన్ని వారు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూశ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం అంటే చేనేత పరిశ్రమకు పెట్టింది పేరు అటువంటి ధర్మవరంలో గత 5 సంవత్సరాలుగా ధర్మవరంలో విచ్చలవిడిగా పవర్ లూమ్స్ మగ్గాలు వెలిశాయి అని, వీటిని అరికట్టాల్సిన ఆర్ డి డి ఆఫీస్ ధర్మవరనికి దాదాపు 250 కిలోమీటర్లు దూరంలో ఉండడం వలన ఎటువంటి ఉపయోగం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క శ్రీ సత్య సాయి జిల్లా లోనే ధర్మవరం, సోమందేపల్లి, ముద్దిరెడ్డిపల్లి, గోరంట్ల, ముదిగుబ్బ, కదిరి, మండలాలలో ఎక్కువ శాతం చేనేత పరిశ్రమలు ఉన్నాయి అని,అందువలన తిరుపతిలో ఉన్న ఆర్ డి డి ఆఫీస్ ను ధర్మవరంలో ఏర్పాటు చేసే విధంగా మీరు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ధర్మవరంలో ఏర్పాటు చేసే విధంగా చూడాలని వారు కోరారు.
కోరుతున్నాము. అలాగే ఆగస్టు 7వ తేదీ 2025వ సంవత్సరంలో జాతీయ చేనేత దినోత్సవం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేనేత కార్మికులకు ప్రతి సంవత్సరం 25 వేల రూపాయలు నేతన్న భరోసా పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది అని,ఆ పథకాన్ని వెంటనే అమలు చేసి చేనేత కార్మికుల ఖాతాలో జమ చేయాలని కోరడం జరిగిందన్నారు.

## ముస్లిం కమ్యూనిటీ విద్యా ప్రవేశాల ప్రోత్సాహక కార్యక్రమం



పలమనేరు మే 25( ముసలో మాట ):పలమనేరు మండల ఉర్దూ ఉపాధ్యాయులు మాజీ ఫ్యాప్టో ఛైర్మన్ జనాబ్ ఎ. మునాఫ్ (రిటైర్డ్ హెడ్‌మాస్టర్) నాయకత్వంలోని గంగవరం మండలంలోని బి.డి. కాలనీ, అలియాస్ డ్రైవర్స్ కాలనీలో ముస్లిం కమ్యూనిటీ మొబిలైజేషన్ అడ్మిషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హెడ్‌మిస్ట్రెస్‌లు ఉపాధ్యాయులు ముస్లిం సమాజ సభ్యులు తల్లిదండ్రులతో సమావేశమై వారి ప్రాంతాలలో ఉన్న పాఠశాల వయస్సు గల ముస్లిం పిల్లలను గుర్తించి మంచి విద్యాభివృద్ధి భవిష్యత్తు అవకాశాల కోసం ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.
అడ్మిషన్లు ఈ విధంగా అందుబాటులో ఉన్నాయి:
1వ, 2వ తరగతి విద్యార్థులు ఎంపీపీఎస్ (ఉర్దూ) కాకతోపులో చేరవచ్చు.3వ, 4వ, 5వ తరగతి విద్యార్థులు ఎంపీఎస్ (ఉర్దూ), న్యూపేట్ లో చేరవచ్చు.
6వ నుండి 10వ తరగతి విద్యార్థులు జడ్పీహెచ్ఎస్ఉర్దూ న్యూపేట్ పలమనేరు మండలంలో చేరవచ్చు.అదనంగాపాఠశాలల్లో 15 మంది విద్యార్థులు చేరితే రవాణా సౌకర్యం కూడా కల్పించబడుతుందని కమ్యూనిటీకి తెలియజేశారు.

## బక్రీదు ముందస్తు చర్యల్లో భాగంగా

### తహసిల్దార్ కార్యాలయంలో కమిటీ సమావేశం



ఇందుకూరుపేట, మే -25,(మనసులో మాట):రాబోయే ముస్లింల పవిత్ర పండుగ బక్రీద్ ను పురస్కరించుకుని నెల్లూరు జిల్లా ఇందూకుర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయంలో ముందస్తు చర్యల్లో భాగంగా శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ మురళి మరియు ఇందుకూరుపేట ఎస్.ఐ నవీన్ కుమార్, ముస్లిం మత పెద్దలు మరియు స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలిఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, మండలంలో బక్రీద్ పండుగను అందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

మండలంలోని సాంప్రదాయ మతసామరస్యానికి ఎటువంటి భంగం కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని, పండుగను సంతోషకరమైన వాతావరణంలో ముగించేందుకు అందరూ సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు. పుకార్లను నమ్మవద్దని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. పండుగ ఏర్పాట్లలో శాంతిభద్రతలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని, నిబంధనలకు లోబడి పండుగను జరుపుకోవాలని ఇందుకూరుపేట ఎస్.ఐ నవీన్ కుమార్ మరియు తాసిల్దార్ మురళి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో మండల పరిధిలోని ముస్లిం మత పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ప్రముఖులు పాల్గొని, పండుగను ప్రశాంతంగా జరుపుకునేందుకు అధికారులకు పూర్తి స్థాయిలో సహకరిస్తామని హామీ ఇచ్చారు.

## "కార్పొరేట్ బడులు వద్దు ప్రభుత్వ బడులే ముద్దు" పోస్టర్‌ను ఎం ఈ ఓ. చేతుల మీదగా పోస్టర్ విడుదల.




ఉరవకొండ ఉరవకొండ... ఉరవకొండ విద్యా శాఖ కార్యాల యంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలోఉరవ కొండ విద్యా శాఖా అధికారి ఈశ్వరప్ప యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి భీమేష్, పి ఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హిరణ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ.... మన పిల్లల మంచి భవిష్యత్తు కోసం తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి.విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి బిడ్డకూ నాణ్యమైన విద్యను అందించడం, మన ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాడుకోవడం అందరి ప్రాథమిక బాధ్యత." ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు లభించే అద్భుతమైన ప్రయోజనాలను ఉంటాయని వారు తెలిపారు.అదేవిధంగా నేటి సమాజంలో కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను కేవలం ఒక వ్యాపారంగా మార్చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ బడుల్లో ఎలాంటి ఫీజులు లేకుండా అందరికీ సమానమైన, నాణ్యమైన విద్య అందుతుంది.అదే కార్పొరేట్ బడుల్లో అడ్మిషన్, ట్యూషన్, యూనిఫాం, బుక్స్ పేరుతో తల్లిదండ్రులపై భారీ ఆర్థిక భారం మోపుతున్నారు.చదువుతో పాటు ఆటలు, కళలు,సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రభుత్వ బడులు ప్రాధాన్యతనిస్తాయి.కార్పొరేట్ బడుల్లో కేవలం మార్కులు, ర్యాంకులు, హోంవర్క్‌ల పేరిట విద్యార్థులపై తీవ్ర మానసిక ఒత్తిడి పెంచుతున్నారు. విద్యా హక్కు చట్టం మన ఆయుధం- ప్రభుత్వ విద్యాసంస్థలను కాపాడుకోవడం మన కర్తవ్యం" అని విద్యార్థి సంఘాల నాయకులు స్పష్టం చేశారు. పేద, మధ్యతరగతి తల్లిదండ్రులు కార్పొరేట్ మాయలో పడి అప్పులపాలు కాకుండా, సకల వసతులు మరియు నైపుణ్యం గల ఉపాధ్యాయులు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరారు.

ఈ కార్యక్రమం లో నాయకులు మంజు నాయక్, ప్రిన్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను ప్రత్యేక దృష్టి పెట్టి నాణ్యతగా పరిష్కరించాలి

## .....జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ



మదనపల్లి, మనసులో మాట మే 25 : మదనపల్లి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం అన్నమయ్య జిల్లా మదనపల్లి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తోపాటు.. మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి లు అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ ల అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అర్జీలను వేగవంతంగా, నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఎలాంటి పెండింగ్ లేకుండా అర్జీలను పరిష్కరించాలని, గ్రీవెన్స్ పై ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అర్జీలను గడువులోపు అత్యంత నాణ్యతగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు మదనపల్లి మండలం బసినికొండ గంగమ్మ గుడి వీధికి చెందిన జి కస్తూరి తన భర్త మరి మంచి దాదాపు పది సంవత్సరాలు అవుతున్నదని కుటుంబానికి ఎలాంటి ఆధారం లేదని వితంతు పింఛను మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించారు. మదనపల్లి మండలం రామాచార్లపల్లి కు చెందిన శారద తన భర్త ఏపీఎస్ఆర్టీసీ నందు ఉద్యోగం చేస్తూ బైక్ ప్రమాదంలో మరణించడం జరిగిందని అప్పటినుండి తనకు రూ.2901 మాత్రమే ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా పెన్షన్ వస్తున్నదని తనకు ఇద్దరు పిల్లలు ఉండటం వలన ఈ డబ్బుతో జీవించడం కష్టంగా ఉన్నది తనకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేవని ఆర్థిక పరిస్థితి బాగుగా లేదని నాకు ప్రభుత్వం ద్వారా ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల సమస్యలపై మొత్తంగా 393 అర్జీలను దరఖాస్తుదారులు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు జాయింట్ కలెక్టర్ ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తప్పొప్పులు సరిచేసుకుందాం.. భవిష్యత్ ప్రణాళికను నిర్ణయించుకుందాం..

## ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్.



ధర్మవరం మే 25 (మనసులో మాట) తప్పొప్పులను సరి చేసుకుంటూ భవిష్యత్ ప్రణాళికలను నిర్ణయించుకోవాలని టిడిపి శ్రేణులకు ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మహానాడు ఏర్పాట్లపై రూరల్ మండల నాయకులతో సమావేశాన్ని నిర్వహించి, పలు విషయాలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మే నెల

27, 28తేదీల్లో జరగబోయే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ఏడాది కాలంలో ఎన్ని సమావేశాలు నిర్వహించుకున్నా.. మహానాడుకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఇక్కడ ఏడాది కాలంలో జరిగిన సంఘటనలను చర్చించుకుంటూ ఏమైనా మనం చేయలేని పనులు ఉన్నాయా అన్నదికూడా విశ్లేషించుకుంటామన్నారు. అదే విధంగా భవిష్యత్ లో చేపట్టబోయే వాటి గురించి కూడా తీర్మాణాలు చేసుకుంటామన్నారు. ఈసారి పొదుపు చర్యల్లో భాగంగా వర్చువల్ విధానంలో మహానాడు నిర్వహించుకుంటున్నామని.. అన్ని క్లస్టర్ల పరిధిలో వేదికలు ఉంటాయన్నారు. గతంలో మహానాడు కార్యక్రమం రాష్ట్రంలో ఎక్కడ జరిగినా అనేక వ్యయప్రయాసల కోర్చి వెళ్లే వారమని.. ఈసారి మన ప్రాంతం నుంచి మనం నేరుగా పాల్గొనే అవకాశం వచ్చిందన్నారు. ఈ సమావేశంలో మనం స్థానికంగా ఉన్న అంశాల గురించి చర్చించుకునే అవకాశం ఉంటుందన్నారు. అందుకే సభ్యత్వం ఉన్న ప్రతి కార్యకర్త ఐడెంటిటీ కార్డుతో పాటు హాజరు కావాలన్నారు. గత ఏడాది కాలంలో క్లస్టర్ పరిధిలో ఎవరైనా చనిపోయి ఉంటే వారిని స్మరించుకుంటూ.. సీనియర్లను సన్మానించుకుంటూ కార్యక్రమం ఉంటుందన్నారు. భవిష్యత్ లో మనం చేపట్టబోయే కార్యక్రమాలు కూడా ఇక్కడే నిర్ణయించబడుతాయన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ధర్మవరం పట్టణంలోని ఐదు క్లస్టర్ల పరిధిలో నిర్వహించబోయే మహానాడు వేదికలను పరిశీలించారు. ఎర్రగుంట సర్కిల్ తెలుగుదేశంపార్టీ క్యాంప్ కార్యాలయం, పి.ఆర్.టి స్ట్రీట్ షాది మహల్, కేపిటి స్ట్రీట్ కొత్త ఆర్యవైశ్య సత్రం, శాంతినగర్ శ్రీరాముని కళ్యాణమండపం, కొత్తపేట శ్రీ సీతారామాంజనేయ కళ్యాణ మండపాల్ని శ్రీరామ్ ప్రత్యక్షంగా చూశారు. అక్కడ ఎలాంటి ఏర్పాట్లు చేయాలి, ఎల్.ఈ.డీ స్క్రీన్లు, వేదిక తదితర వాటికి సంబంధించి శ్రీరామ్ నాయకులకు పలు సూచనలు చేశారు. రెండు రోజుల పాటు ఎలాంటి ఆటంకాలు లేకుండా కార్యక్రమం జరిగేలా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని వారు నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపాదించిన అభివృద్ధి కార్యక్రమాలపై శాఖల వారీగా సమీక్ష సమావేశం

**– జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**






తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 25

రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపాదించిన అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో ప్రతిపాదించిన అభివృద్ధి కార్యక్రమాలపై వర్చువల్ విధానంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావుతో కలిసి పాల్గొన్నారు. అనంతరం సంబంధిత శాఖ అధికారులతో జిల్లా స్థాయిలో సమీక్ష నిర్వహించి పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలకు మంజూరైన రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత గడువుల్లో పూర్తి చేయాలని సూచించారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్, ఝణూ పరిధిలో చేపడుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. నగర అభివృద్ధికి అనుగుణంగా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు తదితర సదుపాయాలను మెరుగుపరచాలని సూచించారు. పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని ఇూ××జ అధికారులను ఆదేశించారు. పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలను మరింత మెరుగు పరచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు.

అవసరమైన మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన నిత్యావసర సరుకులు సమయానికి అందేలా చర్యలు చేపట్టాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. రేషన్ పంపిణీలో ఎటువంటి అవకతవకలు చోటుచేసుకోకుండా పర్యవేక్షణ పెంచాలని సూచించారు.

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్దేశిత గడువుల్లో పరిష్కరించాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా శాఖల అధికారులు స్పందనాత్మకంగా పనిచేయాలన్నారు,జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, కాలువల మరమ్మతు పనులను వేగవంతం చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. రైతులకు సాగునీరు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. గ్రామాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వేసవి దృష్ట్యా ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు.ఈ సమావేశంలో ఇంచార్జి మునిసిపల్ కమీషనర్ శారదా దేవి, పంచాయతీ అధికారి సుశీలా దేవి, తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు, ఇూ××జ జోన్ మేనేజర్ విజయ భరత్ రెడ్డి, డి ఎమ్ అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, ఎస్ ఈ ఆర్ అండ్ బి రాజా నాయక్, సివిల్ సప్లై అధికారి రాజు, ఇరిగేషన్ డి ఈ, రాధా కృష్ణా , గనుల శాఖ అధికారి బాలాజీ నాయక్, ఉద్యాన శాఖ అధికారి శివకుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు. సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా మౌలిక అవసరాల లక్ష్యమే ప్రభుత్వ ధ్యేయం

**అమృత్ పథకం ద్వారా పట్టణ అభివృద్ధికి రూ. 16.5 కోట్లు మంజూరు**

**పనుల్లో నాణ్యత... రాజీ పడొద్దని కాంట్రాక్టర్ కు సూచించిన ఎమ్మెల్యే**



పలమనేరు మే 25( మనసులో మాట):పలమనేరు పట్టణ అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అమృత్ పథకం కింద వాటర్ సప్లై కొరకు పలమనేరు మున్సిపాలిటీకి రూ.14.30 కోట్ల నిధులు, స్వచ్ఛభారత్ ద్వారా బ్యూటిఫికేషన్ కొరకు రూ. 2.2 కోట్లు మొత్తం రూ. 16.5 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో పట్టణ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు నీటి సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.ఈ మేరకు టెండర్ దక్కించుకున్న మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ప్రతినిధులు పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలని తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులు సంస్థ సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు.

అమృత్ పథకం రూ.14.30 కింద చేపట్టనున్న ముఖ్యమైన పనుల్లో ట్యాంకుల నిర్మాణం,పైప్ లైన్ పనులు ఉండగా స్వచ్ఛ భారత్ ద్వారా పలమనేరు పెద్ద చెరువు బ్యూటీఫికేషన్‌కు రూ.2.5 కోట్లు కేటాయించగా గంటావూరులో 4.5 లక్షల కిలోలీటర్ల సామర్థ్యంతో భారీ నీటి ట్యాంక్ నిర్మాణం చేపట్టనున్నారు. అలాగే గడ్డూరులో 3 లక్షల కేఎల్ సామర్థ్యంతో మరో ట్యాంక్, పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో 2.5 లక్షల కేఎల్ కెపాసిటీతో నీటి నిల్వ ట్యాంక్ నిర్మాణం జరగనుంది. అదనంగా పట్టణ పరిధిలో పాత పైప్‌లైన్ల మరమ్మతులు కొత్త పైప్‌లైన్ వ్యవస్థ ఏర్పాటు వంటి పనులు కూడా చేపట్టనున్నారు.

ఈ పనులు పూర్తయితే పలమనేరు పట్టణంలో తాగునీటి సరఫరా మరింత మెరుగుపడటంతో పాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నీటి నిల్వ సామర్థ్యం కూడా పెరగనుంది.

పెద్ద చెరువు అభివృద్ధితో పట్టణ సౌందర్యం మరింత ఆకర్షణీయంగా మారనుండగా ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి.పట్టణ అభివృద్ధి, ప్రజల మౌలిక అవసరాల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని నిర్ణీత గడువులో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత సంస్థకు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజర్ సువిరావ్, జిల్లా ప్రజా ఆరోగ్య శాఖ సాంకేతిక అధికారి పుష్పగిరినాయక్ తో పాటు మున్సిపల్ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.


# గూడూరులో దారుణం:

## గర్భవతిని ఢీకొట్టి పరారైన బైక్ రాయుళ్లు..

గూడూరు(మనసులో మాట )మే 25:

గూడూరు పట్టణంలోని కోర్టు సెంటర్ సమీపంలో అత్యంత వేగంతో దూసుకొచ్చిన కొందరు యువకులు, అమాయకపు గర్భవతిని, ఆమె భర్తని ఢీకొట్టి, కనీస మానవత్వం కూడా లేకుండా అక్కడి నుండి పరారైన సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

మంగళవారం మధ్యాహ్నం కోర్టు సెంటర్ ప్రాంతం జనసందోహంతో ఉన్న సమయంలో, ఈ సంఘటన చోటు చేసుకుంది.నీలం (బ్లూ) రంగు పల్సర్ బైక్‌పై వచ్చిన ఇద్దరు యువకులు, అతివేగంతో, అజాగ్రత్తగా వాహనాన్ని నడుపుతూ బైక్ వెళుతున్న భర్తని భార్య అయిన గర్భవతిని వెనుక నుంచి బలంగా ఢీకొట్టారు.ఈ ప్రమాదంలో సదరు మహిళ రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడింది సంఘటన జరిగిన వెంటనే స్థానికులు, బాధితురాలిని గమనించిన ప్రజలు ఆందోళన చెందారు.అయితే, కింద పడి ఉన్న మహిళను చూసి కూడా, ఆ యువకులు తమ బైక్‌ను ఆపకుండా వేగంగా అక్కడి నుంచి పరారయ్యారు.ఈఅమానవీయ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు పట్టణంలో ఇటువంటి “పోకిరి” వేషాలతో వాహనాలను నడుపుతున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.బాధితురాలిని వెంటనే స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.సంఘటనపై కేసు నమోదు చేసుకున్న గూడూరు పోలీసులు, కోర్టు సెంటర్,పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరా (జజుఎ) ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. నిందితుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.నిర్లక్ష్యంగా వాహనం నడిపి,ప్రమాదం జరిగిన తర్వాత పారిపోవడం చట్టరీత్యా నేరం.ఇలాంటి వ్యక్తులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని, ముఖ్యంగా గర్భిణీలు వృద్ధుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.ఈ ఘటనకు సంబంధించి ఎవరికైనా సమాచారం తెలిసినా లేదా అనుమానిత వ్యక్తుల వివరాలు తెలిసినా వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయవలసిందిగా







కోరడమైనది..

సీఐ : 9440786343

ఎస్ఐ : 9492523299

ఎస్ఐ : 9100244099